
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 10, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



16వ పేజీలో..

## నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# జిల్లాలో 372 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



2లో...

కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో 372 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం సాయంత్రం రాజపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తహసిల్దార్ ఇంద్రధర్ అనిత, నాయబ్ తాసిల్దార్ షేరి వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్ఐ నర్సింలు ఎంపీడీవో నాగవేణి, ఏఈఓ లు భవ్యత ప్రణీతలను మండలంలోని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజపేట మండలంలోని బూరుగుపల్లి మోడల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిస్థితులను ఎంపీడీవో నాగవేణి ద్వారా అడిగి తెలుసుకొని

# తప్పని.. తిప్పలు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)


గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ప్రస్తుతం బియ్యం పంపిణీకే పరిమితమయ్యాయి. ఒకప్పుడు రేషన్ దుకాణాల నుండి బియ్యంతో పాటు పంచదార, గోధుమలు, నూనె, కిరోసిన్, సబ్బులు తదితర నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసుకునేవారు. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమక్రమంగా ఒక్కొక్క నిత్యవసర వస్తువులను తగ్గిస్తూ బియ్యానికే పరిమితం చేసింది. దీంతో పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది. అధిక ధరలు చెల్లించి బయట దుకాణాల్లో పంచదార, నూనె, గోధుమలు, తదితర సరుకులను కొనుగోలు చేసుకుంటున్నారు.



- ఉమ్మడి గ్రామ పంచాయతీల నుండే బియ్యం కొనుగోలు
- నోటిఫికేషన్ ద్వారా కొత్త దుకాణాలు ఏర్పాటు చేయాలి
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 1782 గ్రామపంచాయతీలు
- రేషన్ దుకాణాల ఏర్పాటుకు ప్రజల డిమాండ్

**రేషన్ షాపులకు నోచని... నూతన గ్రామపంచాయతీలు**

2లో..





# పోషణ పక్షం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 9

పోషణ పక్షం 2025 పై బుధవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ ,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు సరైన ఎదుగుదల ఉండేలా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పించేందుకుగాను ప్రతి సంవత్సరం పోషణ అభియాన్ కింద పోషణ మాసోత్సవాలు, పక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 8 నుండి పోషణ పక్షోత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 8న అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల బరువును తీయడం, గర్భిణీ స్త్రీల సంరక్షణపై భర్తలతోపాటు, ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం, అలాగే రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ , అంగన్వాడీలు, ఆశ,, ఏఎన్ఎంలు ఇళ్లను సందర్శించడం ద్వారా తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, అనుబంధ ఆహార పద్ధతులను, వ్యాధి నిరోధకత గురించి తెలియజేయడం, పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను, గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులకు

2వ పేజీలో..

# నిధుల గోల్‌మాల్‌పై నిగ్గు తేల్చుతాం

## : డిసిఓ ఎన్.శ్రీధర్

## సమగ్ర విచారణకు ఆదేశాలు

వార్త ఎఫెక్ట్

భువనగిరి, ప్రభాతవార్త

సహకార సంఘాల్లో నిధుల గోల్‌మాల్ వ్యవహారంపై నిగ్గుతేల్చుతామని జిల్లా సహాయ అధికారి ఎన్.శ్రీదర్ తెలిపారు. నిధుల గోల్‌మాల్, నిద్రమత్తులో జోగుతున్న అధికారులు, కదుతున్న అవినీతి డొంక, అక్రమార్కుల గుండెల్లో పరుగెత్తుతున్న రైళ్లు అన్న శీర్షికలతో ఇటీవల తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త'లో ప్రచురితమైన వరుస కథనాలపై ఆయన స్పందించారు. జిల్లా పరిధిలోని భువనగిరి, రామన్నపేట,






2వ పేజీలో..

వార్తలో ప్రచురితమైన కథనాలు..

## ప్రజలకు తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతుంది. ఏ గ్రామంలో చూసినా చౌక ధరల దుకాణాల నుండి బియ్యం మినహాయిస్తే మరి ఇతర నిత్యవసర వస్తువులు పొందే పరిస్థితి లేదు. అయితే కొత్తగా ఏర్పాటుచేసిన గ్రామపంచాయ తీలలో చౌక ధరల దుకాణాలు ఏర్పాటు చేయ లేదు. ఉమ్మడి గ్రామాల నుండి రేషన్ ను ప్రజలు కొనుగోలు చేసుకుంటున్నారు. కొన్ని గ్రామాల ప్రజలు కాలినడకన రెండు నుంచి మూడు కిలోమీటర్లు వెళ్లి బియ్యం తెచ్చుకో వాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి గ్రామంలో రేషన్ దుకాణాన్ని మంజూరు చేసి ప్రారంభిస్తే పేద ప్రజలకు రేషన్ బియ్యం అందుబాటులో ఉంటుంది. ఉమ్మడి గ్రామపంచాయతీలకు వెళ్లి తెచ్చుకోవాలంటే ఇబ్బందిగా మారింది. 2018 ఆగస్టు 2 న అప్పటి ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో నూతన మండలాలతో పాటు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. నాటినుండి నేటి వరకు కొత్త గ్రామపంచాయతీలలో చౌక ధరల దుకాణాలను మాత్రం మంజూరు చేసి ప్రారంభించలేదు. గత ఏడు సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తు న్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంతకు ముందు 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో కూడా కొత్తగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆ తర్వాత 2024 సంవత్సరంలో మరికొన్ని గ్రామపం చాయతీలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 కొత్తగా గ్రామపంచా యతీలు ఏర్పాటయ్యాయి. దీంతో ప్రస్తుతము ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామపం చాయతీల సంఖ్య 1782 కు చేరింది. 2018 , 2024 సంవత్సరంలో ఏర్పాటైన కొత్త గ్రామపం చాయతీలలో చౌక ధరల దుకాణాలు మంజూరుకు నోచుకోలేదు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 11 గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడంతో సంఖ్య 486కు చేరింది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 24 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడంతో 868 కి చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా ఏడు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడంతో 428 కి గ్రామపంచాయతీ ల సంఖ్య చేరింది. గత ప్రభుత్వము తండాలను కూడా గ్రామపంచాయ తీలుగా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అక్కడ కూడా రేషన్ దుకాణాలు మంజూరు చేయలేదు. కొత్త దుకాణాలు మంజూరు చేయటము ప్రభుత్వ విధానమని నోటిఫికేషన్ జారీ చేసి కొత్త దుకాణాలను మంజూరు చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వము పౌరసరఫరాల శాఖలో కొత్త సంస్కరణలు ప్రవేశపెడుతున్న పుడు ప్రజల అవసరాల దృశ్య సంక్షేమం నేపథ్యంలో కొత్త గ్రామపంచాయతీ లలో ఎందుకు చౌక ధరల దుకాణాలు ఏర్పాటు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ప్రతి ఒక్కరు రేషన్ షాపుల నుండి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడంతో అంతగా పట్టించుకోలేదు. సన్న బియ్యం పథకం ప్రారంభమైన తర్వాత మాత్రం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారంతా బియ్యాన్ని పొందుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించి విచారణ కూడా పూర్తి చేసింది. ఇక కార్డులు ఇవ్వడమే మిగిలింది. రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అర్హుల దరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. మార్చి 30 న హుజూర్నగర్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన సంద ర్భంగా మంత్రి ఉత్తం రేషన్ కార్డుల మంజూరు విషయమై స్పష్టత ఇచ్చారు. దీంతో అర్హులైన దరఖాస్తుదారులంతా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా మంత్రి పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త రథసారథులు రానున్నారు. కొత్త పంచాయతీలకు కూడా ఎన్నికలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో కొత్త సర్పంచులు రానున్నారు. ఈ మేరకు ఓటర్ల జాబితాలను కూడా కొత్త గ్రామపంచాయతీలలో సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. పోలింగ్ బూతులు కూడా నిర్ణయించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఏది ఏమైనప్పటికీ కొత్త గ్రామపంచాయతీలకు చౌక ధరల దుకాణాలు మంజూరు చేయడంతో పాటు కొత్త సర్పంచులు కూడా ఎన్నికకు ప్రభుత్వమే చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జిల్లాలో 372 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

సంతోషం వ్యక్తం చేశారు. పనులు మరింత వేగవంతంగా కొనసాగాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా , ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్ లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు. రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఈ నెల 14 వ తేదిన గడువు ముగియనుందున్న ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలన్నారు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 515 కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు, అందులో భాగంగా రాజపేట మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు త్వరలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వివరించారు. సర్వర్ లో సమస్యలు కారణంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యంగా జరుగుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి వచ్చింది.




## పోషణ పక్షం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించడం, పరిశుభ్రత పై అవగాహన ,శిశువులకు ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించడంపై అవగాహన ,రక్తహీనతపై కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు రక్త హీనత నివారణకై రక్త పరీక్షల నిర్వహణ, అవగాహన, స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ఉపయోగం, వాటిపై కార్యక్రమాల ఏర్పాటు, పోషణ ట్రాకర్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందుకు దేవరకొండ డివిజన్లో మహిళలు ,బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు అవగాహన కల్పించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,చిన్న పిల్లల తల్లులు, అలాగే వారి భర్తలు, తల్లిదండ్రులు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించాలని చెప్పారు. ప్రత్యేకించి మిల్లెట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల్లో ఒబిసిడి తగ్గించడం, పనిచేసే మహిళల్లో పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్చే విధంగా క్రష్ లు ఏర్పాటు చేయడం, బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు, ఎదుగుదల, తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలపై అవసరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చార్టులు, అవగాహన కల్పించే వక్తలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి ,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఏపీ డి శారద, ఉపవైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జి అధికారి రాజేష్ ,సిపిఓ తదితరులు ఈ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు.

## నిధుల గోల్‌మాల్‌పై నిగ్గు తేల్చుతాం

(మొదటి పేజీ తరువాయి..)



యాదగిరిగుట్ట, మోత్కూరు అసిస్టెంట్ రిజిస్ట్రార్ల పర్యవేక్షణలో సమగ్ర విచారణకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలను, సహకార చట్టం బైలాను విస్మరించి నిధుల దుర్వినియోగంకు పాల్పడిన వారు ఏ స్థాయిలో ఉన్నా శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. సహకార చట్టంలో పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన ఏ సభ్యుడైనా సొసైటీల అభివృద్ధి పేరిట ఎటువంటి కాంట్రాక్టు పనులు, నిర్మాణాలు చేపట్టవద్దని, అలా చేసినట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ల విచారణల్లో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 16వ తేదీ లోగా ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చిన నిధుల గోల్‌మాల్‌పై పూర్తి స్థాయిలో విచారణ నివేదిక తెప్పించుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, పెట్రోల్ బంకుల నిర్వాహణలో అడ్డగోలిగా నిధుల గోల్‌మాల్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై లోతైన విచారణ జరిపించి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి శ్రీధర్ బుధవారం ప్రత్యేక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ప్రత్యేక విచారణ అధికారుల్లో తమ అక్రమాలు, అవినీతి బాగోతాలు ఎక్కడా బయట పడుతాయోనని నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి.

## వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ధరల పెంపుతో పేద, మధ్య తరగతి కుటుంబాలు మరింత చితికిపోతున్నాయని, వారిని దృష్టిలో పెట్టుకుని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు. అదే విధంగా గ్యాస్ సరఫరాలో వినియోగదారుల నుంచి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ బండపై రూ.50 నుంచి వంద అదనంగా వసూళ్ల చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చౌటుప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ స్టేజి వద్ద విజయవాడ–హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి సమీపంలో సంఘం హోటల్ పక్కన గల విజయ్ పైప్స్ కంపెనీ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు చౌటుప్పల్ ఎస్‌హెచ్ఓ మన్మధకుమార్ తెలిపారు. మృతుని వయస్సు సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్యలో ఉంటాడని, తెల్లరి షర్టు కింద ఎరుపు రౌండ్ కాలర్ టీ షర్టు, తెల్లటి రంగు జీన్స్ ఫ్యాంట్ ధరించడంతో పాటు ఎడమచేతికి ఎరుపు రంగు దారంతో తాయెత్తు కట్టుకుని ఉన్నాడని, మీడియం కలర్ కలిగి ఉన్నాడన్నారు.




## యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20 వరకు నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగోని అమరేందర్ అన్నారు. సైకిల్ యాత్ర వాల్ పోస్టర్లను నారాయణపురం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జగన్, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డా॥రహీనాలతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ యాత్ర 7 రోజుల పాటు 55 గ్రామాల మీదుగా 250 కిలో మీటర్ల మేర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గాజుల మహేష్, సుర్వి కిరణ్, జోకు మహేష్, బోయిన మల్లేశం, ఐతరాజు లింగస్వామి, కొత్త మహేష్, ముంత సాయి తదితరులున్నారు.

# కిడ్నాప్, హత్యానేరంలో నిందితుల అరెస్ట్

..ఒక కారు,రెండు బైక్‌లు

పది సెల్ ఫోన్‌లు,రెండు కత్తులు స్వాధీనం..

పోలీస్ సిబ్బందిని అభినందించిన డీఎస్పీ



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 9** కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో నిందితులను నాగార్జునసాగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు .నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,సి.ఐ శ్రీను నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత 2వ తేదీన పండ్ల నిర్మల తన భర్త హరిచంద్ర పెంక్షన్ కొరకు నల్గొండ జిల్లా కనగల్ నుండి నాగార్జునసాగర్ కు రాగా పాత గొడవలు నేపథ్యంలో పసువేముల గ్రామానికి చెందిన వారు కిడ్నాప్ చేశారని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వెంటనే స్పందించి సాగర్ సర్కిల్ సి.ఐ శ్రీను నాయక్,ఎస్.ఐ సంపత్, ఎస్.ఐ వీరబాబు,ఎస్.ఐ వీర శేఖర్ ల ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి అన్ని సి.సి.టి.వి లు పరిశీలించి నేరస్తులను గుర్తించి ప్రధాన ముద్దాయి బెజవాడ కోటమ్మను 4వ తేదీన 7వ మైల్ వద్ద అరెస్ట్ చేసి విచారించగా కోటమ్మకు వరుసకు కొడుకు అయిన బెజవాడ బ్రహ్మం కు మృతుడు కూతురితో గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిగి తర్వాత ఇరువురి కుటుంబ సభ్యులకు గొడవలు జరగగా ఈ గొడవలో కోటమ్మ కొడుకు రమేష్ మరియు ఇతర కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడినరని అప్పుడు మృతుడు హరీష్ చంద్ర మరియు అతని కుటుంబ సభ్యులపై రైట్ బ్యాంక్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని ప్రస్తుతం మృతుడు ప్రాణభయంతో కనగల్ గ్రామం నందు కూలి పని చేసుకుంటూ భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. అప్పటినుండి కోటమ్మ మరియు అతని కుటుంబ సభ్యులు మృతుడిపై పగ పెంచుకొని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో మృతుడు గత నెలలో కనగల్ నుండి నాగార్జునసాగర్ కు వచ్చి పెన్షన్ తీసుకుని వెళుతున్నాడని తెలుసుకొని రెండవ తేదీన కూడా పెన్షన్ కొరకు మృతుడు సాగర్ కు వస్తాడని పసువేముల గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్ నాగయ్య ద్వారా తెలుసుకొని పశువైముల నుండి నేరస్తులు బెజవాడ వెంకటేశ్వర్లు, పండ్ల కోటేశ్వరరావు పల్సర్ బైక్ పై బెజవాడ కోటమ్మ, మహేష్, భార్గవులు హోండా షైన్ బైక్ పై సాగర్ లోని పైలాన్ ఆటో స్టాండ్ వద్దకు వచ్చి అప్పటికే అక్కడ మరొక నేరస్తుడు నెలమట్ల భాస్కర్ తన మారుతి స్విఫ్ట్ డిజైర్ కారుతో పాటు ఉండగా బెజవాడ కోటమ్మ ,బెజవాడ వెంకటేశ్వర్లు కారులోకి ఎక్కినారు కోటి బైక్లో తెచ్చిన రెండు కత్తులలో ఒక కత్తిని కార్లో పెట్టుకోగా రెండో కత్తిని భార్గవ్ బైక్ లో పెట్టుకున్నారు. కోటేశ్వరరావు తన పల్సర్ బైక్ను ఆటో స్టాండ్ వద్ద పెట్టి భార్గవ్ సైన్ బండి ఎక్కి హిల్ కాలనీ కి వచ్చారు. ఐదుగురు నేరస్తులు హిల్ కాలనిలో గల ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర రోడ్డు ప్రక్కకు కారు మరియు బైకును ఆపుకొని హరిచంద్ర కొరకు ఎదురు చూస్తుండగా హరిచంద్ర సత్యనారాయణ స్వామి గుడి వైపు నుండి రోడ్డు దాటి ఇందిరా గాంధీ బొమ్మ దగ్గరికి వచ్చేసరికి అందాజ 10 గంటల సమయంలో మృతుడి బలవంతంగా కారులో ఎక్కించుకొని కోటమ్మ కోటి మరియు భాస్కర్లు కారులోనే హరిచంద్ర పై దాడి చేసి చేతులతో గట్టిగా కొట్టుకుంటూ మాచర్ల వైపు ఎత్తిపోతల చెక్పోస్టు దాటిన తర్వాత కార్ని త్రిప్పి చెంచురాంపురం దాటిన తర్వాత ఒక కిలోమీటర్ ముందుకు వెళ్లి కార్ని రోడ్డు ఎడమవైపుకి ఆపి ఐదుగురు నేరస్తులు మృతుడిని కారులో నుండి దింపి కొట్టుకుంటూ ఆ ప్రక్కన గల వీరు చిలకలోకి అందాగా 2 అడుగుల లోపలికి హరిచంద్రని తీసుకెళ్లగా అక్కడికి బెజవాడ బ్రహ్మం కూడా చేరుకొని అక్కడ అందరూ కలిసి హరిచంద్రని కొట్టి కిందపడేసి పెద్ద గుండు రాళ్ళను మృతుడి తలపై మోదీ అతి కిరాతకంగా హత్య చేశారు రాళ్లతో గట్టిగా కొట్టడం వలన హరిచంద్ర తలపగిలి తీవ్రముగా రక్తము కారి అక్కడికక్కడే చనిపోయారు అక్కడి నుండి భాస్కర్, భార్గవ్, కోటి, వెంకన్నలు కారులో వాడపల్లి మీదుగా హైదరాబాద్ పారిపోగా కోటమ్మ, బెజవాడ బ్రహ్మం పారిపోయారని తెలిపారు. నిందితుల కోసం వెతుకుతుండగా మంగళవారం మధ్యాహ్నాం నమ్మదగిన సమాచారంతో హత్యలో పాల్గొన్న నిందితులతో పాటు వారికి ఆశ్రయం ఇచ్చిన నేలమట్ట బ్రహ్మం, మట్టపల్లి కోటేశ్వరరావు ఇద్దరితో కలిసి షిఫ్ట్ డిజైనర్ కార్లో అడ్వకేట్ ను కలవడానికి మాచర్ల వైపు వెళుతుండగా సాగర్ ఫారెస్ట్ ఆఫీసు వద్ద ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది అని తెలిపారు. వీరు ఇచ్చిన సమాచారం మేరకు హత్యతో సంబంధం ఉన్న ఇతర నేరస్తులు అయిన బెజవాడ బ్రహ్మం, దోసపాటి నాగయ్యలను రైట్ బ్యాంకులో గల మాత సరోవర్ హోటల్ దగ్గర అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు, మరియు రెండు ద్విచక్ర వాహనాలు, 10 సెల్ ఫోన్లు,2 కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీను నాయక్, ఎస్ఐలు సంపత్, వీరబాబు, వీరశేఖర్ మరియు పోలీసులు హేమంత్, వెంకన్న, రామకోటి, జావిద్, ప్రశాంత్, రాంప్రసాద్, హెచ్.జి లు శ్రీకాంత్, నరసింహా ఇతర సిబ్బందిని డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

## భర్త చేతిలో..భార్య దారుణ హత్య

మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త





అనుమానం పెనుభూత మైయింది..కలకాలం తోడుండాల్సిన భర్త..భార్యను అనుమానించాడు...మరొకరితో వివాహేతర సంబంధం ఉందంటూ వేధించాడు.. చివరకు భార్యను కత్తితో నరికి చంపాడు. పవిత్రమైన భార్యభర్తల బంధాన్ని నగుబాటు చేసే ఘటన నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యంలోమంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసు తెలిపిన వివరాల ప్రకారం..అదే గ్రామానికి చెందిన పూజల బాల సైదులు అదే గ్రామానికి చెందిన నరస కుమారి(30)ని 2012లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తెలున్నారు. బాల సైదులు అడవిదేవులపల్లిలో పానీపూరి వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చాలా రోజుల నుండి నరసకుమారి ప్రవర్తనను బాల సైదులు అనుమానిస్తున్నాడని, భార్యకు వివాహేతర సంబంధం ఉందని అరోపిస్తున్నాడని, దీనిపై ఇరువురు మధ్య గొడవలు జరుగుతున్నాయని సమాచారం కాగా ఈ విషయలోనే గత రాత్రి కూడా మరోసారి ఘర్షణ జరిగినట్లు ఇరుగు పొరుగు సమాచారం. ఇది మనుసులో పెట్టుకొని భర్త రాత్రి కత్తితో నరస కుమారి తలపై కొట్టగా అక్కడికక్కడేప్రాణాలు వదిలింది. స్థానికుల సమాచారం తో సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్ ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఫిర్యాదు మేరకు బాల సైదులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## గుండెకు ముప్పు రాకూడదంటే ఈ పరీక్ష తప్పనిసరి

.....సామాన్య ప్రజలందరికీ అందుబాటులో ఈసీజీ

పీఏ పల్లి మండల కేంద్రంలో ఈసీజీ యంత్రాన్ని ప్రారంభించి సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 09ఏప్రిల్ ప్రభాతవార్త:** గుండెపోట్లు ఇప్పుడు మరి చిన్న వయసులోను వస్తున్నాయి, ఆ ముప్పు నుంచి ప్రజలు రక్షించుకోవడానికి ముందస్తుగా ఈసీజీ పరీక్ష చేయించుకోవడానికి తన సొంత ఖర్చులతో మండల కేంద్రంలో ఈసీజీ యంత్రాన్ని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాతి నొప్పి వచ్చిన ప్రతి వ్యక్తికి ఈసీజీ పరీక్ష తప్పనిసరి, ఇందులో గుండెపోటు 80,90 శాతం నిర్ధారణ అవుతుంది, గతంలో గుండెపోటు వచ్చి ఉండి, అప్పుడు తెలియకపోయినా ఈ పరీక్షలో తెలిసిపోతుందని ఆయన తెలిపారు, ఇట్టి అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తీరం మణిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గణపురం శంకర్, బోల్లిగోర్ల కొండలు, వంగాల శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర ముత్తయ్య, పేర్ల లక్ష్మయ్య, పోతెం గోవర్ధన్, పేర్ల పరమేష్, జాన్ రెడ్డి, బోల్లిగోర్ల కోటేష్,వంగాల ఉపేందర్ రెడ్డి, వంగాల వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

## నిజమైన ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి

నన్నూరి వెంకటరమణారెడ్డి



**ఏప్రిల్ 9 ప్రభాత వార్త తిప్పర్తి** నిజమైన ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అలాంటి నాయకులలో మన నర్రా రాఘవరెడ్డి గారు ఒకరని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి లో నర్రా రాఘవరెడ్డి భవన్ లో నర్రా రాఘవరెడ్డి గారి 10వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం నర్రా రాఘవ రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ నియోజక వర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలు నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి గారు ప్రముఖులని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని రాఘవరెడ్డి గారు కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు గారు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ మని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి గారని అన్నారు. నర రాఘవ రెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్ అకిటి లింగయ్య పోకల శశిధర్ మంత్రాల మంగమ్మ మాలి భార్గవి అశోక్ రెడ్డి ఝాన్సీ శరత్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## బంధువుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:** మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సొంత గ్రామం అనుములలో ఇటీవల సమీప బంధు గోలి లక్ష్మారెడ్డి మృతి చెందడంతో బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వారి తల్లి సుమతి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి వెంట మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు చింతల చెంద్రారెడ్డి, పిల్లి ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, జూపల్లి శ్రీనివాస్, చంద్రారెడ్డి, జగన్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్యాస్ ధర తగ్గించాలని రాస్తారోకో




**నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నడిగూడెం మండల కేంద్రం లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో పీఎం ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించి ప్రధానమంత్రి గారు మాట్లాడుతూ కట్టెల పొయ్యిలో వంట చేసే మా తల్లులకి గౌరవంగా జీవించాలని మా ఉద్దేశం అని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారువంట గ్యాస్ ధర రూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని బెల్లంకొండ సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కే లతీఫ్ బాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, రెంటాల శ్రీను, నోసిన కోటయ్య, ఖమ్మంపాటి వెంకన్న, టైలర్ కళ్యాణ్, దుర్గారావు, వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి




**మునగాల ఏప్రిల్ 9 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అండర్పాస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్యాస్ కి పెంచిన 50 రూపాయలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు .ధరలు తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామన్నారు .వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం వలన ప్రస్తుతం ఉన్న 876 నుండి 905 రూపాయలకు పెరగడంతో పేద మధ్యతరగతి ప్రజల పై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే అనేక రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై అధికభారాలు పడతాయన్నారు అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు వెంకన్న గడ్డం వినోద్ బోళ్ళ మంగారెడ్డి ఉప్పల పిచ్చమ్మ లవంగి గోపాలం తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నకేంద్రం



**చిలుకూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త** క్తేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాసు పెట్రోలు పై పెంచిన ధరలకు నిరసనగా సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక బస్టాండు సెంటర్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెమిడాల రాజు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ సిలువేరు ఆంజనేయులు ముక్క లక్షీ ్మనారాయణ వడ్డేపల్లి కోటే ష్ కట్టే కోలా లక్ష ్మయ్య జిల్లా శ్రీను దొడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోవాలి



**గరిడేపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** గర్భిణీలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రేవతి అన్నారు. బుధవారం రాయిని గూడెం గ్రామం లోని అంగన్వాడీ 2 లో 15 రోజుల పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా ఆమె పాల్గొని మాట్లడుతూ గర్భిణీ లకు మొదటి 100రోజులు చాలా ముఖ్యమని దీనికోసం గుడ్లు, ఆకు కూరలు లాంటి బలమైన అహరం తీసుకోవాలని సూచించారు. బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పుట్టే బిడ్డ ఆరోగ్యం గ ఉండటమే గాక తల్లి కూడా క్షేమంగా ఉంటారని తెలిపారు. అంతే కాకుండా గర్భిణీలకు, బాలింతలకు బరువు, ఎత్తులు నమోదు చేసినట్లు తెలిపారు. గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రం లో ఆరోగ్యం సూత్రాలతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ నాగమణి, చంద్ర కళ తో పాటు గర్భిణీలు, బాలింత లు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ లో అరుదైన శస్త్ర చికిత్స



**హుజూర్నగర్ (గరిడేపల్లి) ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** హుజూర్నగర్ పట్టణంలోని మన అమ్మ ఆసుపత్రిలో వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స చేశారు. అమ్మ ఆసుపత్రిలో డాక్టర్లు ఒక వ్యక్తి చేతికి అరుదైన చికిత్స చేసి విజయం సాధించారు మేళ్లచెరువు మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి గ్రామంలో చెట్లు కట్ చేస్తూ ఉంటారు. బుధవారం కూడా గ్రామంలోని చెట్లను కట్ చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు మిషన్ జారడంతో దాన్ని పట్టుకోబోయిన సురేష్ ఎడమ చేయి మిషన్లో పడింది. దీంతో తీవ్ర గాయమై విపరీతమైన రక్తస్రావం జరిగింది. గాయపడిన సురేష్ ను హుజూర్నగర్ పట్టణంలోని మన అమ్మ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిశీలించిన డాక్టర్లు చేతిలోని ప్రధానమైన ఐదు నరాలు తెగినట్లు గుర్తించారు. చేతిని తొలగించాల్సిన పరిస్థితి ఉన్న సమయంలో డాక్టర్లు సమయస్ఫూర్తితో వ్యవహరించి సురేష్ చేతికి శస్త్ర చికిత్స చేశారు. తెగిన నరాలను ఎంతో కష్టపడి డాక్టర్లు సామాన్య స్థితికి తీసుకువచ్చారు. తెగిన నరాలన్నిటిని కలిపి అరుదైన చికిత్సకు నాంది పలికారు. చేసిన శస్త్ర చికిత్స ఫలితం ఇవ్వడంతో ఆపరేషన్ చేసిన వైద్య బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ శస్త్ర చికిత్స చేసిన వారిలో డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ విక్రమ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల తో రైతులకు ప్రయోజనం

**గరిడేపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గంట సుధాకర్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడ్డిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మకాలు జరిపి ప్రభుత్వం అందించి ప్రయోజనాలను పొందాలని ఆమె సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మడం ద్వారా రైతులు మద్దతు ధరను పొందవచ్చని ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమెకు కోరారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వీరభద్రయ్య, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, త్రివేణి, సొసైటీ మాజీ చైర్మన్ రామినేని వెంకటేశ్వర్లు, దొంగరి భద్రయ్య, సంఘం కార్యదర్శి బచ్చు సైదయ్య, రైతులు ఆరె పూరి వెంకటేశ్వర్లు, చిలకబత్తిని చంద్రయ్య, కారింగుల ఉపేందర్, రాంబాబు, వెంకన్న,సంఘంసిబ్బంది పాల్గొన్నారు.




## ప్రారంభమైన పరీక్షలు

**నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఎస్సీఏ2 పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 17న పరీక్షలు ముగియనున్నాయి. ఈనెల 23 పాఠశాలలకు చివరి పని దినం. 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. జూన్ 12న తిరిగి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 1261 ఉన్నాయి. ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల 30 నిమిషాల వరకు 8వ తరగతి విద్యార్థులకు 9 గంటల నుంచి 11 గంటల 45 నిమిషాల వరకు 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈనెల 23న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేయనున్నారు.

## నీటి తొట్లు ను వినియోగంలోకి తేవాలి

**నడిగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్లను వినియోగంలోకి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల్లో నీటితొట్లను నిర్మించారు. వేసవి కాలంలో పశువులు నీరు తాగేందుకుగాను గ్రామాల్లో ఈ తొట్లను ఏర్పాటు చేశారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నీటి తొట్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. కొన్ని నీటితొట్లు శిథిలమయ్యాయి. మరికొన్ని తొట్లలో చెత్తాచెదారాన్ని పోస్తున్నారు. ఈ వేసవిలో పశువులు నీరు తాగేందుకు నీటి తొట్లు ఎంతగానో ఉపయోగపడతాయి. కానీ నిరుపయోగంగా ఉండటంతో ఫలితం లేకుండా పోతుంది. అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

## అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ కోటా చలం



**అనంతగిరి ఏప్రిల్ ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం బుధవారం తనిఖీ చేసి ల్యాబ్ నిర్వహణను డ్రగ్ స్టోర్ ను పరిశీలించారు. కాలం చెల్లిన మందులు లేకుండా ఎప్పటికప్పుడు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి తనకి చేయాలని హెచ్చరించి, తగు సూచనలు ఇచ్చారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్న రిపోర్ట్స్,రికార్డ్స్ ను తనిఖీ చేసి ఆన్లైన్ డేటా ఓపి,ఎన్.సి.డి నిర్వహణ గురించి అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయవలసిందిగా సూచించారు.ప్రతి వైద్య సేవలు ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహిస్తూ ఆన్లైన్ చేస్తూ రిపోర్టు నిర్వహించాలని ఆయన అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తో మాట్లాడుతూ రికార్డ్స్ లో ఉన్నది ఆన్లైన్లో ఉండాలని ఆన్లైన్లో ఉన్నది రిపోర్ట్స్ లో ఉండాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఫీల్డ్ విజిట్ చేసి ఆరోగ్య కార్యక్రమాలపై మానిటరింగ్ నిర్వహించాలని హెచ్చరించారు. వారానికి ఒకసారి వైద్య సిబ్బందితో వైద్యాధికారి సమీక్ష నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ప్రియాంక,మదు ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఏప్రిల్ 09 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు .స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, పాల్గొన్నారు.




# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తి

*భువనగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

యాసంగి 202425 సీజన్లో ధాన్యం సేకరణ సజావుగా జరిపేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలను తీసుకుంటుంది. ఇప్పటికే ప్రతిపాదించిన 372 కేంద్రాలలో 25 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కొనుగోళ్లు కూడా మొదలు అయ్యాయి. ఈ పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ధాన్యం సేకరణలో నిమగ్నమయ్యారు.గత సీజన్ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, కలెక్టరేట్ లోని, జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. దానికి గాను ప్రత్యేకంగా " 9281423621 " నెంబర్ కేటాయించి, పిర్యాధుల కోసం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీ ల ప్రతినిధులు, పౌర సరఫరాల సిబ్బంది, రవాణా కాంట్రాక్టర్ ల నుండి ఒక ప్రతినిధిని కేటాయించారు. ఇట్టి కాల్ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు, రవాణా, చెల్లింపులు తదితర విషయాలపై ఎలాంటి సందేహాలు ,పిర్యాదులు ఉన్న



సత్వర పరిష్కారం దొరుకుతుందని జిల్లా మేనేజర్ హరికృష్ణ తెలిపారు.జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత ఇట్టి కాల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో జిల్లా మేనేజర్ హరికృష్ణ, సహాయ పౌర సరఫరాల అధికారి రోజా రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీధర్, మరియు జిల్లా వ్యవసాయ అధికారిణి నీలిమ పాల్గొన్నారు. వీరితోపాటు జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

## జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

:భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో మండలపరిధిలోని ముత్తిరెడ్డిగూడెం, వడాయి గూడెం, చీమల కొండూరు గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ స్థాపించిన మొదట్లో రెండు సీట్లున్న బిజెపి వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేసినందుకు ప్రతి కార్యకర్త గర్వించదగ్గ విషయం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి, మండల ఇంచార్జ్ పట్నం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్



కుమార్, మాటూరు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి సురేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు వెంకటేశం, మట్ట ఆంజనేయులు, నల్ల మాస శేఖర్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎనబోయిన మహేష్, మధు, శెట్టి వంశీ యాదవ్, శ్రీధర్ నాయకులు భువనగిరి సిద్దు గౌడ్, కొత్తపెల్లి చంద్రశేఖర్, వల్లపు సతీష్, సాధినేని ఉపేందర్, వెంకటేష్ నాయక్, తోటకూరి అశోక్, సర్దార్ శ్రీకాంత్, దంతూరి భాస్కర్, శేఖర్, బబ్బుర్ శంకర్ గౌడ్, రవి, కర్ణాకర్, బెజ్జాల శ్రీనివాస్, స్వామి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట వ్యవసాయ సహకార సంఘం లో అక్రమాల ఆరోపణలు



*రామన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

రామన్నపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో అవినీతి అక్రమాలు జరిగాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. గత 2017 సంవత్సరం నుండి 2024 వరకు ఖరీఫ్ సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యం ఎంత వాటికి ప్రభుత్వం నుండి వచ్చిన కమిషన్ ఎంత వచ్చిందో సంబంధిత కార్యాలయంలో ఎవరికి తెలియదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వివరాల కోసం ప్రభాతవార్త విలేకరి సమాచారం అడుగగా సంఘం చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మాకు ఎలాంటి వివరాలు తెలియని, సంబంధిత శాఖ సీఈవోకు పూర్తి వివరాలు తెలుస్తాయని వారు గత కొద్ది రోజులు నుండి అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని రెండు మూడు రోజుల్లో ఆయన వస్తారని అప్పుడు వివరాలు తెలుస్తాయని తెలిపారు. కాగా గతంలో సహకార సంఘం తరపున పెట్రోల్ బంకు మంజూరై మండలంలోని భోగారం పరిధిలోని 177 సర్వే నెంబర్ లో అర ఎకరంలో పనులు సాగాయి. ఈ పనుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆ ప్రదేశంలో మట్టిని వేసి పనులను ప్రారంభించారు. ఆ పనులను నిధుల లేమితో అర్థాంతరంగా ఆపేశారు. వీటికి సంబంధించిన ఖర్చులను ఇప్పటివరకు ప్రజలకు తెలియజేయలేదనీ బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయాలపై సహకార సంఘం లోని ఏ ఒక్క డైరెక్టర్ ప్రశ్నించకపోవడంతో వారికి నెలవారి మామూలు అందుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై చైర్మన్ ను వివరాలు అడగగా కోటి 30 లక్షల రూపాయలతో కార్యాలయం నిర్మాణానికి స్థలం కొన్నట్లు, అలాగే భవన నిర్మాణానికి కోటి 60 లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రామన్నపేట వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన, జరుగుతున్న విషయాలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు

# పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీ,లపై చర్యలు తీసుకోవాలి

*మోత్కూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెట్రోల్ బంకులు,మరియు గ్యాస్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు వినియోగదారులను ఇబ్బందులకుగురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మోత్కూర్ ఇన్చార్జ్ తహసిల్దార్ ఉపేందర్ కు బుధవారం తెలంగాణ వినియోగదారుల సంఘం సమాఖ్య ఫోరం కార్యదర్శి పోచం సోమయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తరచుగా బంకులలో పెట్రోలు డీజిల్ నిల్వ ఉంచక రైతులను, వినియోగదారులకు వ్యవసాయదారులకు, ఇబ్బందుల గురి చేస్తున్నారని మరియు గ్యాస్ ఏజెన్సీ ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. డోర్ డెలివరీ చార్జీలు తీసుకొని ఇంటి వద్ద కూడా గ్యాస్ సరఫరా చేయడం లేదని, సిలిండర్ లను బ్లాక్ రేట్లలో హోటళ్లకు విచ్చలవిడిగా బ్లాక్ రేట్లలో అమ్ముతున్నారని పౌరసరఫరాల అధికారులు మామూళ్ల మత్తులో ఉండటంతో వినియోగదారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని వినియోగదారుల కండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో చేకూరి మల్లేశం వినియోగదారుడు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

*రామన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మండలంలోని మునిపంపుల గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా నకిరేకల్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నకరకంటి మొగులయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పాటు ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయపు జెండా ఎగరవేయడం ఖాయం ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య , బిజెపి సీనియర్ నాయకులు పద్మా రెడ్డి ,మునిపంపుల మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ బిజెపి నాయకులు లక్ష్మయ్య ,భిక్షం ఆదరణ నరసింహ, గజ్జల రాము శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ సాధించిన నకిరేకంటి నాగరాజు

*రామన్నపేట, ఏప్రిల్ 9ప్రభాతవార్త*

నకిరేకంటి నాగరాజు హిందీ దళిత్ కహానియో మే ఛత్రిత్ దళిత్ జీవన్ కా యతార్థ్ (1980 2010 )కే సందర్భ్ మే అనే అంశం పై హిందీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి వాగ్మారే మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసినందుకు నాగరాజు నకిరేకంటి కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. వ్యవసాయ ఆధారిత కుటుంబనేపథ్యంలో కుటుంబానికి చేదోడుగా ఉంటూ స్థానికంగా పాఠశాల విద్యాభ్యాసం మొదలుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లో డిగ్రీ



పూర్తి చేసి ఉన్నత చదువులపై ఆసక్తితో పీజీ, ఓయూలో ఎం.ఏ హిందీ పూర్తి చేసి పిహెచ్.డి లో సీట్ పొందాడు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సామాజిక న్యాయ పోరాట ఉద్యమాల్లో,మలిదశ తెలంగాణ సాధన ఉద్యమం వంటి సుదీర్ఘ పోరాటాల్లో చురుకైన భాగస్వామిగా విద్యార్థి రాజకీయాల్లో ముందుంటూనే పరిశోధన కొనసాగించాడు. పిహెచ్.డి పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నాగరాజు డాక్టరేట్ పొందిన సందర్భంగా బుధవారం కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,మిత్రులు హర్షం వ్యక్తంచేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*గుండాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*



: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజానీకానికి సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం లాంటిదని ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు . బుధవారం ఆయన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారులకు నేరుగా చెక్కులు పంపిణీ చేస్తున్నారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు చేరుతున్న యన్నారు .ఆరోగ్యరీత్యా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ఆర్థికంగా కొంత ఉపశమనం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. గుండాల మండల కేంద్రం చెందిన వ ర్రె యాదయ్యకు సీఎం రిలీఫ్ చెక్కు అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి ,గుండాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు పొడి శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులు

మునుగోడు,9ఏప్రిల్,ప్రభాతవార్త:



రత్తిపల్లి గ్రామానికి చెందిన నిజామాబాద్ ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మాదగోని మారయ్య గౌడ్, విలేకరి మాదగోని భిక్షంగౌడ్‌ల మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టియుడబ్ల్యూజె 143 జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మికాంత్ బుధవారం రత్తిపల్లి గ్రామంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించినవారిలో టియుడబ్ల్యూజె 143నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి రాములు, మండల అధ్యక్షుడు జీడిమడ్ల బాబు, టియుడబ్ల్యూజె 143 నాయకులు వరికుప్పల సురేష్, దుబ్బ అనిల్, తదితరులు ఉన్నారు.

## భూ వివాదంపై జిల్లా అధికారి రీ సర్వే

మునుగోడు,9ఏప్రిల్,ప్రభాతవార్త:



చౌటుప్పల్‌రోడ్డులోగల శ్రీసాయి టౌన్‌షిప్‌లో జిల్లా అధికారులు రీ సర్వే నిర్వహించారు. న ర్వే నెంబర్ 266/లు లోని 20 గుంటల భూమిలో నెలకొన్న వివాదంపై నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు బుధవారం ఐదుగురు జిల్లా ఉన్నతాధికారులతో ఏర్పాటైన కమిటీ సభ్యులు భూమిని పరిశీలించారు. కమిటీలో చండూరు ఆర్డీవో, డిపివో, ఏడి ఎస్ఎల్ఆర్ సర్వే, ఆర్‌అండ్‌బి నల్లగొండ ఈఈ, డిటిసిపి జిల్లా అధికారి పూర్తి స్థాయిలో సర్వే చేయించారు. మరో రెండు రోజుల్లో సర్వే నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేయనున్నారు. సుమారు రెండు గంటలకుపైగా సర్వే జరిపారు. వెంచర్ ముందుభాగంలో ఆర్ అండ్ బి రోడ్డు ఒకటి ఉన్నదా ,రెండు ఉన్నాయా అనే అంశాన్ని అధికారులు తమ విచారణద్వారా తేల్చనున్నట్లు సమాచారం.

## కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఆరు నెలల శిక్ష

మునుగోడు,9ఏప్రిల్,ప్రభాతవార్త:

కులం పేరుతో దూషించిన వ్యక్తికి కోర్టు ఆరు నెలల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. 2019 సంవత్సరంలో దోమల మల్లయ్య అనే వ్యక్తిని పలివెల గ్రామానికి చెందిన వరికుప్పల వెంకయ్య, వరికుప్పల నరసింహ అనే వ్యక్తులు అతని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కులం పేరుతో దూషించిన విషయంలో అప్పటి ఎస్ఐ శేఖర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు అప్పటి నల్లగొండ డిఎస్పీ గంగారాం విచారణ చేసి కోర్టులో చార్జిషీట్ వేయగా, నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టువిచారణ చేసి, నేరం రుజువుకావడంతో నిందితులైన వెంకయ్య చనిపోగా, వరికుప్పల నరసింహకు ఆరునెలల జైలుశిక్ష, 5వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.

## బిజెపి క్రియాశీలక సమావేశం



నాంపల్లి,9ఏప్రిల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ ఆధ్వర్యంలో బుధవారం క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూఈ నెల 10,11,12 తేదీల్లో ప్రతి గ్రామంలో గావ్ చలో, బస్తీ చలో అభియాన్ కింద ప్రతి గ్రామానికి ఒక ముఖ్య వక్త ఆయా గ్రామాలలో పర్యటించి పార్టీ నిర్ధేశించిన కమిటీల ఎన్నిక, పార్టీ జెండా ఆవిష్కరణ వివరాలు, వాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాలపేరున సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినవన్ నేషన్, వన్ ఎలక్షన్‌పై గ్రామ పెద్దలు, యువకులు, మేధావులతో సదస్సులు నిర్వహించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త వివిద స్థానాలకు పోటీచేసేవిదంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీమోర్చా రాష్ట్ర కోశాధికారి వర్త్య శంకర్‌నాయక్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్‌గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్లమల్ల కాంతారెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓబిసి మోర్చా నాంపల్లి మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు మారపాకుల శివ, నాంపల్లి బూత్ అధ్యక్షులు తిప్పని శ్రీధర్‌రెడ్డి, పెద్దాపురం బూత్ అధ్యక్షులు పోలేని ప్రశాంత్, కూరాకుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం




చింతపల్లి,9ఏప్రిల్,ప్రభాతవార్త:

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ యాదయ్య, ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రెస్‌క్లబ్ సభ్యులను, వారికి సహకరించిన వివిఆర్ ఫౌండేషన్‌వారిని అభినందించారు. ఎండల తీవ్రతతో బాటసారులు, ప్రజలు దాహంతో ఉంటారని, వారికి అనుకూలంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుంభం పుల్లారెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మురళి, గోవింద్ రవి, వెన్నం శేఖర్, పుననం భీమేశ్వర్, ఖలేద్, ఎర్ర జగన్, నల్ల శంకర్, ఉప్పల యాదయ్య, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అలీ, గౌరవాధ్యక్షులు బాబన్న, కోశాధికారి గోవిందు ప్రసాద్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేటలో ముమ్మరంగా సిసిరోడ్ల పనులు



గట్టుప్పల్,9ఏప్రిల్,ప్రభాతవార్త:

మండలంలోని అంతంపేట, సోమరాజుగూడ గ్రామంలో ఎన్ఆర్ ఈజిఎస్ కింద మంజూరు అయిన రూ.20లక్షల నిధులతో సిసి రోడ్ల పనులను ముమ్మరంగా సంబందిత అధికారులు చేయిస్తున్నారు. గ్రామంలోని బిసి కాలనీలో ఇంచుమించు 600మీటర్ల పొడవున ఈ పనులను అధికారులు కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో చేయిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణపనులు జరుగుతుండటంతో పలువురు హర్షిస్తున్నారు. కాగా పనుల నిర్వహణ సమయంలో పిఆర్‌ఏఈ అధికారుల పర్యవేక్షణ కరువైందని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సిసి రోడ్లపనుల్లో భాగంగా రోడ్లపై ప్రతి రోజు రెండు మూడుసార్లు నీళ్లు చల్లేవిదంగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దోనియాల గ్రామంలో సహపంక్తి భోజనాలు



కొండమల్లేపల్లి,9ఏప్రిల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని దోనియాల గ్రామంలో సన్నబియ్యం లబ్దిదారుడు దాసరి యాదగిరి సైదమ్మ దంపతులు సన్నబియ్యంతో అన్నం వండి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఎసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి లబ్దిదారులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో నిరుపేదలు కడుపునిండా మూడుపూటలా భోజనం చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన బియ్యం నాణ్యతలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, గడ్డం శ్రీరాములు, మేరెడ్డి సందీప్‌రెడ్డి, అమృతారెడ్డి, గుండాల కొండల్, బాతుక రామకృష్ణ, ఇడమోని సైదులు, యాదగిరి, అందుగుల సీతయ్య, శ్రీను, మహేష్, రాములు, అంజి, నాగరాజు, అంజయ్య, కృష్ణయ్య, దావిద్, సత్యనారి, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో అమలు చేయాలి

చండూరు రూరల్,9ఏప్రిల్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలు ఆసరా పెన్షన్లు రూ.4వేలు, మహాలక్ష్మి పథకంద్వారా మహిళలకు రూ.2500 ఇవ్వాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంవ 15 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలుచేయలేకపోయిందని విమర్శించారు. నెర్మట గ్రామంలో అర్హత కలిగిన పెన్షన్‌దారులు, మహిళలనుండి ధరఖాస్తులను స్వీకరిం చారు. అర్హులందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, మండల నాయకులు నారపాక మహేందర్, నందికొండ శ్రీపాల్‌రెడ్డి, దాసరి శంకర్, బండమీది వెంకన్న, నాగరాజు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ వారోత్సవాలు



చండూరు రూరల్,9ఏప్రిల్,ప్రభాతవార్త:

మండలంలోగల దోనిపాముల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్షం మాసం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సైపర్వైజర్ యాదమ్మ హాజరై మాట్లాడుతూ గర్భిణీల ఎత్తు, బరువులను గురించి, 2సంవత్సరాలలోపు పిల్లల గృహ సందర్శన గురించి వివరించారు. శిశువుల వెయ్యిరోజుల ప్రాముఖ్యత, బాలింతలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయురాలు కవిత, అంగన్వాడీ టీచర్‌తారక, ఆయాసైదమ్మ, తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.

## రాజ్‌కుమార్‌కు నివాళులు



చండూరు,9ఏప్రిల్,ప్రభాతవార్త:

మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపధి పథకంలో ఇంజనీరింగ్ కన్సెల్టెంట్‌గా పని చేస్తున్న రాజకుమార్ బుధవారం గుండెపోటుతో మరణించారు. ఆయన గత ఆరు సంవత్సరాలుగా చండూరులో పని చేస్తున్నారు. కార్యాలయ ఉద్యోగులు ఆయన మరణానికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాదగరి, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

## నర్రా రాఘవరెడ్డికి ఘన నివాళులు

గట్టుప్పల్,9ఏప్రిల్,ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు సిపిఎం పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని, వారి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకటేశం, పెద్దగాదని నరసింహ, ఖమ్మం రాములు, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, నల్లవెల్లి భిక్షం, ముస్కు బుచ్చిరెడ్డి, పసుపుల నవీన్, పాల్గొన్నారు.

# మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ పొందండి



*చిట్యాల రూరల్, ఏప్రిల్ 09,ప్రభాతవార్త :* ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటుసన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచిం చారు. చిట్యాల మండలంలోని వెలిమి నేడు, పెద్దకాపర్తి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, వెలిమినేడులో రూ. 22 లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, డీసీవో పత్యానాయక్ లతో కలిసి కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లావ్యాప్తంగా దేవరకొండ నియోజక వర్గంలోని అడవిదేవులపల్లి మినహాయించి 250 కేంద్రాలను ప్రారంభించబడ్డాయని ఆమె తెలిపారు.గ్రామాల్లో సన్నధాన్యం సాగు చేసేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించడంతో రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా సాగుచేశారని తెలిపారు. రైతులు పండించిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించడం సంతోషకరమన్నారు. బ్రాహ్మణ వెల్లాంల ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించడంతో సాగు విస్తీర్ణం పెరిగిందని దీంతో రైతు కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తుందన్నారు. నకిరేకల్ నియోజక వర్గంలో 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 45 దొడ్డు రకం ధాన్యం, 5 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యంలో తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంకు తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. సన్నధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే రైతులకు క్వింటాకు రూ. 500 బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ధాన్యం శుద్ధి చేసేందుకు కొనుగోలు కేంద్రాలలో ఆటోమేటిక్, మ్యానువల్ ధాన్యం శుద్ధి యంత్రా ను ఏర్పాటు చేశామని, వీటితో రైతులకు ధాన్యం శుద్ధిలో ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో చాలామంది రైతులు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని మిగతా రైతులు కూడా సాగు చేసేందుకు ముందుకు రావాలని ఆమె సూచించారు. సన్న రకం ధాన్యం సాగు చేయడంలో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 384 కొనుగోలు కేంద్రాలకు గాను 250 కొనుగోలు కేంద్రాలను ప్రారం భించామని మిగతావి కూడా త్వరలోనే ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా నిలు స్తోందన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. మన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. అంతకుముందు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంఏవో పగిడిమర్రి గిరిబాబు, ఏఈవో కృష్ణకుమారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, దేశబోయిన మల్లమ్మ, గోపగోని నర్సింహా, చెరుకు స్వామి, అంతటి నరసింహ గౌడ్, పిశాటి భీష్మారెడ్డి, గోలి గణేష్, కక్కిరేణి బొందయ్య, ఎదుళ్ల అజిత్ రెడ్డి, యాకారి లింగస్వామి, పంతంగి రంగారావు, దోర్నాల రామచంద్రం, అంతటి వెంకటేష్, సామ మోహన్ రెడ్డి, కాటం సత్తయ్య, యాకారి మత్స్యగిరి, నారగోని దుర్గయ్య, చెరుకు రామలింగం, మేడి కృష్ణయ్య, బుస్సు శ్రీను,సీఈవో రాజమల్లయ్య, సింగిల్విండో డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు చెరువులే జీవనాధారం



### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :** గ్రామాలకు చెరువులే జీవనాధారమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ఊర చెరువుకు రూ. 1.18కోట్ల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెరువులకు మరమ్మ తులు చేయడం వలన నీటి నిల్వ సామర్థం పెరుగడంతో పాటు ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరుగుతుందన్నారు. దీంతో పంట పొలాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్, నడింపల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, అనంతుల శంకర్, నడింపల్లి నర్సింహ, పెద్దగోని మల్లయ్య, సాగర్ల యాదయ్య, ఉయ్యాల నవీన్, బద్దుల యాదయ్య, జల్లెల నర్సింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శప్రాయం



*చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త* సీపీఎం సీనియర్ నేత, శాసనసభ పక్ష మాజీ నేత నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఆదర్శప్రాయం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి, వెలిమినేడు గ్రామాల్లో నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా రాఘవరెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు రాఘవరెడ్డి అన్నారు. ప్రజా ఉద్యమాలే పరమా వధిగా రాఘవరెడ్డి అనునిత్యం పోరాడుతూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. సామాన్య కార్యకర్త నుంచి సర్పంచ్, ఆరు పర్యాయాలు నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వార్థ సేవలందించి, అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాల రాజకీయ నాయకులకు యువతకు రాఘవరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, జెల్లల పెంటయ్య, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, నెలికంటి నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహ, పంది నరేష్, మాదరగోని వెంకన్న, కోనేటి రాములు, కందగట్ల గణేష్, అరూరి శంభయ్య, వెంకటరామయ్య, బుచ్చిరెడ్డి, బూరుగు క్రిష్ణవేణి, కార్యదర్శి శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్ రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.రాఘవరెడ్డి పాటల సీడీ ఆవిష్కరశాసన సభాపక్ష నేత నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కవి ఏబూషి నరసింహ ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి పేరిట రూపొందించిన పాటల సీడీని బుధవారం మండలంలోని వట్టిమర్తిలో చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సినీగేయ రచయిత అభినయ శ్రీనివాస్, గేయ రచయిత అంబటి వెంకన్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లోని ప్రజల కష్టాలను స్వయంగా చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచేవారని సేవలను కొనియాడారు. పాటల నిర్మాణానికి సహకరించిన నర్రా ప్రవీణ్ రెడ్డి, నర్రా వేణుగోపాల్ రెడ్డిలను వారు అభినందించారు.




# మల్లయ్య మృతదేహానికి మండలి చైర్మన్ గుత్తా ఘన నివాళి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జిట్టగోని మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మల్లయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్, నడింపల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, నడింపల్లి నర్సింహ, పెద్దగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 9: అనుముల మండలంలోని కొత్తపల్లి, కొరివేని గూడెం, పేరూరు, వీర్లగడ్డ, చల్మారెడ్డి గూడెం, పాలెం, చింతగూడెం గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం కళావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహశిల్దార్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 9*



మండలంలోని వివిధ గ్రామాలైన నార్కట్‌పల్లి, బాజకుంట, తుమ్మల గూడెం, చిప్పలపల్లి, తిరుమలగిరి, మాండ్ర, గ్రామాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి ప్రారంభించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచు కోవాలని. దళారుల బారిన పడకండా ఉండాలని వారు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,మండల వ్యవసాయ అధికారులు,ఆర్ ఐ తరుణ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

... కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 9** నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. బుధవారం ఆమె నల్లగొండ జిల్లా నిడమనూరు ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి పాతబడి పోయి, పెచ్చులు ఊడి పోతున్న నూతన భవన నిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. సాధ్యమైనంత త్వరగా ఈ భవన నిర్మాణం పూర్తయితే కొత్త భవనంలోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మార్చవచ్చని అందువలన ఈ నెలలోనే భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఇన్ పేషంట్, ఏ ఎన్ సి రిజిస్టర్ లను, హై రిస్క్ చాటును తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి నిడమనూరు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అన్ని వైద్య సేవలను పి హెచ్ సి ద్వారా అందేందుకు డాక్టర్లు కృషి చేయాలని ఆమె సూచించారు ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుతం నిడమనూరు పి హెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆమె డాక్టర్ అరవింద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిడమనూర్ తాసిల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నూతన



రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులు ధరణి దరఖాస్తులపై ఆరా తీశారు. నూతన రేషన్ కార్డులకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిశీలించి విచారణ పూర్తి చేయాలని ఆమె తాసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. అంతేకాక రవి ధాన్యం కొనుగోలు కు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలకాకుండా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా, జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడే మిల్లులకు పంపియాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్థలాలకు భూమి పూజ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*నిడమనూరు ప్రభాతవార్త 9*

నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు భూమి పూజకు బుధవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి భూమి పూజకు ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇల్లు మంజూర య్యాయని మాజీ ఎంపీపీ రంగ సాయి రెడ్డి కలను నిజం చేయాలని అన్నారు. తుమ్మడం గ్రామంలోని గ్రామస్తులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య క్రిందాన్ని కి రంగ సాయి రెడ్డి పేరు పెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, హాలియా



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, ఎడవల్లి వల్లబ్ రెడ్డి, శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంక రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, పిడి రాజ కుమార్, ఎంపీడీవో భువన గిరి రమేష్, ఎంపీఓ కేదారనాథ్, చరక శ్రీను, యువ నాయకులు మెరుగు శ్రీనివాస్, కోట్ల సైదయ్య, గోవిందరెడ్డి, చంద్రారెడ్డి, సెక్రటరీ లింగయ్య, సైదులు ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం: మాజీ ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 9:*

25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దామని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని తన నివాసంలో నియోజకవర్గంలోని అనుమల, నిడమనూరు, గుర్రం పోడు, హాలియా టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 27న వరంగల్లో 25 లక్షల మంది టిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నాగార్జునసాగర్ నియోజక వర్గ నుంచి వరంగల్ కు భారీగా తరలి వెళ్లాలన్నారు. ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిట విఫలం చెందిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన పై రాష్ట్ర ప్రజలు విముఖతతో ఉన్నా రన్నారు. మూడేళ్ల తర్వాత రాష్ట్రంలో మనదే అధికారం అని, క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి



చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలదేనన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్క రించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకు వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, నాగులవంచ తిరుపతిరావు, వడ్డే సతీష్ రెడ్డి, యడవల్లి మహేంద రెడ్డి, నల్లగొండ సుధాకర్, బొల్లం రవి ఆయా మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్

*కట్టంగూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పందెనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2,320, బి గ్రేడ్ కు రూ.2,300 మద్దతు ధర పొందా లన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ పెరు మాళ్ళ జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పీఏసీఎస్ సీఈఓ బండా మల్లారెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి గిరి ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి కానుగు సైదమ్మ, నాయకులు కుంభం అనిల్ రెడ్డి, గోదల వెంకట్ రెడ్డి, గద్దపాటి రాములు, అయితగోని నారాయణ, మిట్టపల్లి శివ, రెడ్డిపల్లి వీరస్వామి, అయితగోని నర్సింహ్మా, బుచ్చాల వెంకన్న గౌడ్, మర్రి రాజారత్నం, గోశిక అంజన్ కుమార్, కొంపెల్లి శ్రీకాంత్, కానుగు లింగయ్య, గుండు శేఖర్, కుంభం అనిల్ రెడ్డి, విజయ్ రెడ్డి, బిల్ల కృష్ణారెడ్డి, గద్దపాటి వీరేందర్ పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# పోషణ లోపాల నివారణ కార్యక్రమం

*డిండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*




డిండి మండల పరిధిలోని టీ.గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ సూపర్వైజర్ రమణ పోషణ లోపాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు బాలింతలకు రక్తహీనత నివారణ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత విషయాలపై తీసుకోవాల్సిన ఆహారం పై అవగాహన కల్పించారు. పక్షం రోజుల్లో చేయాల్సిన కార్య క్రమాల షెడ్యూల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అంగన్వాడి ట్రైనర్ పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బాలింత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కట్రావత్ లాల మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**డిండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** డిండి మండలం పెద్దతండాకు చెందిన కట్రావత్ లాల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పెద్ద తండాలో లాల మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ లాల ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. లాల కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వెంకటేష్, రమావత్ తూలిసిరామ్, వాడిత్య బాలు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా నర్రా రాఘవరెడ్డి 9వ వర్ధంతి

*కట్టంగూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి తొమ్మిదవ వర్ధంతిని ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు మాట్లాడుతూ నర్రా రాఘవ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజల సమస్యలను అసెంబ్లీలో వెలుగెత్తి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి ఆదర్శ నేత నీతి నిజాయితీకి మారుపేరు నర్రా రాఘవరెడ్డి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు జాల రమేష్, చిలుకూరు సైదులు, కట్ట బక్కయ్య, ఆదిమల్ల సుధీర్, యాదయ్య, శ్రీను, నాగయ్య, మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం

*సమావేశంలో రైతుల రసాభాస*
*ఎకరాకు 24 లక్షలు ఇస్తామన్న ఆర్డీవో*
*న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్*
*శివ గంగ లిఫ్ట్ వలన చాలా నష్టపోయామ్.*

*చింతలపాలెం, ఏప్రిల్ 9 (ప్రభాత వార్త )*

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్‌లైన్ ఎత్తిపోతల పథకం బాధిత రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు బుధవారం చింతలపాలెం మండల కేంద్రంలోసమావేశం నిర్వహించారు. భూ సేకరణ చట్టం2013 ప్రకారం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా పైప్‌లైన్ వల్ల నష్టపోయే రైతులకు ప్రభుత్వ చర్యలు, నష్టపరిహారాలపై సమావేశం కొనసాగింది. ఈ



సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ నష్టపోయే రైతుల భూములకు గరిష్ఠంగా ఎకరానికి రూ.24 లక్షల వరకు నష్టపరిహారం , పొలాల్లో పైప్‌లైన్ వెళ్ళే దారిలో బోర్లు, చెట్లు, ప్రహరీ గోడలు వంటి వాటికీ కూడా పరిహారం చెల్లిస్తామన్నారు... కొంతమంది రైతులు తమ పొలాల మధ్య నుండి పైప్‌లైన్ వెళ్తుందని దీనివల్ల బాగా నష్టపోతున్నామని నష్టపరిహారం ఇంకా పెంచాలని డిమాండ్ చేశారు. శివగంగా లిఫ్ట్ పథకం వల్ల తమ భూములు నష్టపోయామని , అప్పుడు ఏ విధమైన నష్టపరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వినతిపత్రం రూపంలో అందించాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆర్డీవో తెలిపారు. తమ భూములకు తగ్గ నష్టపరిహారం చెల్లించకపోతే ఎత్తిపోతల పైప్‌లైన్ కోసం తమ భూములను ఇవ్వబోమని రైతులు స్పష్టం చేస్తూ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.

## పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్09,ప్రభాతవార్త:*



గ్యాస్ బండపై కేంద్రప్రభుత్వం పెంచిన రుసుమును ఉపసంహరించుకోవాలని సిపిఎం మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు. బుధవారం గోపాలపురం గ్రామంలో నేషనల్ హైవే రాస్తారోకో నిర్వహించారు .బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడ్‌ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ కేంద్రప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారం మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్‌ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిద్దిల వెంకటయ్య, చందాల బిక్షం, ఆవుల సైదులు, చీకూరి తిరపయ్య, అన్నపునేని మాధవరావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్9,ప్రభాతవార్త:*



బూరుగడ్డలోని శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో అధ్యయనోత్సవాలు రెండవరోజు బుధవారం కొనసాగాయి. గర్భాలయంలో కొలువుదీరిన స్వయంభువులను సుప్రభాతసేవతో మేల్కొలిపిన అర్చకులు ఆరాధన నిర్వహించారు. ప్రతిష్టామూర్తులను వేదమంత్రోచ్ఛరణలు, స్వామి అమ్మవార్ల కు,అల్వార్ల కు పల్లకీసేవ జరిపారు. ఈ కార్యక్రమాలల్లో ఆలయచైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు, ఈవోఎంపీ లక్ష్మణరావు, ముడుంబై శ్రీనివాసచార్యులు. ముడుంబై అనంతచార్యులు, ముడుంబై మోహనాచా ర్యులు, ముడుంబై లక్ష్మీనాధాచార్యులు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబ రంగాచార్యులు, పరావస్తు శ్రీనివాస చార్యులు, కొత్త లలిత, గుండా అండాలమ్మ, మూడుంబై రమాదేవి, గెల్లి సువర్ణ, భక్తులు, పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవానికి అన్నీ ఏర్పాట్లు చేయాలి

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్09,ప్రభాతవార్త:*



బూరుగడ్డ గ్రామంలో ఈనెల 12,13 తేదీలలో జరుగనున్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్స వానికి ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో శ్రీనివాసులు అదికారులను ఆదేశించారు. బుధవారం ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు తిరుకళ్యాణ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని అన్నీశాఖల అదికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్, ఎస్ఐ ముత్తయ్య, ఆలయ ఈఓ లక్ష్మణరావు, దేవాలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, యరగాని నాగన్నగౌడ్, ఈదుపుగంటి సుబ్బారావు, గుడెపు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ దేశ్ముఖ్ ,ధర్మకర్తలు పాల్గొన్నారు .

### గరిడేపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్ పిఓ

**గరిడేపల్లి, , ప్రభాతవార్త :** గరిడేపల్లి గ్రామపంచాయతీని బుధవారం డి ఎల్ పి ఓ నారాయణరెడ్డి సందర్శించారు. పల్లె ప్రకృతి వనం, సగ్రిగేషన్ షెడ్, నర్సరీ లను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 9:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు..బుధవారం మండల కేంద్రంలోనీ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, పార్టీ పెద్దలు నాయకులు ఇంద్రారెడ్డి, రామారావు, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు..

### ఇళ్ల నిర్మాణాపనులలో నాణ్యతాప్రమాణాలను పాటించాలి

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 08,ప్రభాతవార్త:*



లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని హుజూర్‌నగర్ హౌసింగ్ ఏఈ సాయిరాంరెడ్డి లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండలంలోని వేపాలసింగారం లోని బేస్‌మెంట్ వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు రూల్స్‌ప్రకారం 400చదరపు అడుగుల విస్తీర్ణం, అంతకన్నా ఎక్కువ ప్రాంతంలోనే నిర్మించాలని సూచించారు. ఆయనవెంట పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,పంచాయితీకార్యాలయ సిబ్బంది ఉన్నారు .

## కుదిరిన కార్మికుల వేతన ఒప్పందం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణ పార్ బాయిల్డ్ రైస్ మిల్ యజమానులకి, అందులో పని చేసే కార్మికుల కు ( డ్రైవర్స్) మధ్య కొన్ని రోజులుగా వేతన ఒప్పంద చర్చలు బుధవారం ఫలించి ఇరు వర్గాలు ఒప్పందం కుదుర్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే హమాలీ కార్మికుల నూతన వేతన ఒప్పందము నవంబర్ నెల నుండి అమలు జరగవలసి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదాపడి ఎట్టకేలకు చర్చలు ఫలించి సఫలమ య్యా యి. రైస్ మిల్లర్స్ అసోసియే షన్ భవన్లో, సంఘాల నాయకుల సమ క్షంలో గత వేతనంపై రూ 2,550 వేతనము అదనంగా పెంచడంతో పాటు ఇతర అలయన్స్ లు కూడా పరిష్కారమైనాయి, ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన శీతల రోశపతి , రైస్ మిల్లర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు మధు , స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, కుక్కడపు కోటేశ్వర రావు, వెంకటనారాయణ ఓరుగంటి నాగేశ్వరరావు, కార్మిక సంఘాల ప్రతినిధులు బెల్లంకొండ గురవయ్య, శీలం శ్రీను, పచ్చిపాల ఉపేందర్, సలిగంటి జానయ్య, చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, సల్వాది సైదులు, హుస్సేన్ సోమయ్య పర్వతాలు గుండెబోయిన వెంకన్న, తిరపయ్య, రెడీతి వెంకన్న, మేకపో తుల వీరబాబు, పాల్గొన్నారు,

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాత వార్త :*

హుజూర్నగర్ పట్టణంలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్ ) ఆధ్వర్యం లో బుధవా రం ధాన్యం కొనుగోలు కేంద్రం (పిపిసి ) ను హుజూర్ నగర్ మార్కెట్ యార్డ్ లో పి ఏ సి ఎస్ చైర్మన్ జక్కు ల నరేందర్ యాదవ్, ఆధ్వర్యం లో డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎసి ఎ స్ చైర్మన్ జక్కుల నరేందర్ మాట్లాడు తూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబె ట్టుకొని 17 శాతం తేమ మించకుండా వడ్ల ను తూర్పార పట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభు త్వం ప్రకటించిన మద్దతు ధర ను పొంది లబ్ధి పొందాలి అన్నా రు. ఈ కార్యక్రమం లో సంఘం డైరెక్టర్లు ఇందిరాల లక్షీ ్మ, దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ భూక్య లచ్చిరాం నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంక య్య, జక్కుల మల్లయ్య జక్కు ల శంబయ్య, రైతు సోదరులు పాల్గొన్నారు

## పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలతో పేదలకు బతుకు భారం



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో పేదల బ్రతుకు భారంగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రో, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పరిస్థితి దేశంలో రోజు రోజుకు దిగజారుతున్న తరుణంలో వంట గ్యాస్, పెట్రో ధరలు పెంచడం వల్ల పేదలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్పొరేట్ సంస్థల కు రాయితీలు సబ్సిడీ లు ఇస్తున్న ప్రభుత్వం పేదలపై ధర్ల భారం మోపడం అన్యాయ మన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రో ధరల ను తగ్గించి నిత్యవసరాలను పేదలు కొను గోలు చేసే ధరలలో ఉంచే బాధ్య త తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యద ర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమ గాని కృష్ణ, మామిడి వెంక య్య, జడ వెంకన్న, జక్కుల శ్రీను, యల్లావుల ఉమా, కుడి తొట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సృజనా రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*



ప్రధానమంత్రి ముద్ర యోజన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నుంచి జిల్లా లీడ్ బ్యాంకు లో ముద్ర లోన్ పొంది ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పట్టణానికి చెందిన కలువల సృజన సురేష్ రెడ్డి కి ఈనెల 7న ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభినందనలతో పాటు ప్రశంసా పత్రం పొందారు. బ్యాంకు ద్వారా ముద్ర లోన్ పొంది పట్టణంలో వస్త్ర వ్యాపారం లో రాణిం చి మంచి స్థాయికి రావడం వల్లే తనకు ఈ స్థాయి లో ప్రతిభ తో కూడిన ప్రశంస పొందానని తెలిపారు. తన భర్త సురేష్ రెడ్డి ప్రోత్సాహంతో వెన్నెల శారీ సెంటర్ నిర్వహిస్తు అభివృద్ధిలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మహి ళలు గృహాలకే పరిమితం కాకుండా బ్యాంక్ ల ద్వారా రుణం పొంది అన్ని రంగాల్లో రాణించాలని ఆమె తెలిపారు. ఆమెను పలువురు మహిళలు స్థానికులు అభినందించారు.

## పోషణ్ పక్షంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

పోషణ్ పక్షంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు.బుధవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోఅధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్.మమతమాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం పర్యటించి ప్రజలకు, మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పోషణ్‌పైఅవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, ఈజిఎస్ కూలీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొనేలా చూడాలన్నారు. అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



సిబ్బంది పోషణ్ పక్షంలో పాల్గొనేలా చూస్తామని వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె మొయిూద్ అన్నారు. అదే విధంగాప్రభుత్వ పాఠశాలలో పోషణ్ పక్షం విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఇఓ బాలునాయక్ అన్నారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ పిఐ.కరుణాకర్‌రావు, ఎపిఎం కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధిక, బిసి కవిత తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## ఉట్లపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

విధి నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిపంచాయతీ కార్యదర్శి యాదగిరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులుజారీ చేశారు. వివరాల్లోకెళ్తే గ్రామపంచాయతీ విధుల్లో భాగంగా గ్రామానికి చెందిన రంజియా,ఇరుగుదిండ్ల లక్ష్మమ్మలకు చెందిన నివాస గృహాల మోటేషన్ అమలులో సరైన ధృవపత్రాలు, అధారాలు లేకుండా30/12/2020 సంవత్సరానికి సంబంధించిన రివిజన్ రిజిస్టర్‌లో మార్పులు చేసిన ఘటనపై వచ్చిన ఫిర్యాదులపైవిచారణ చేసిన అధికారులు అతడిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 09ప్రభాత వార్త*

మండల కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ (బి జె పి ) ఆధ్వర్యంలో మహనీయులు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని, మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భూత్ అధ్యక్షులకు దిశనిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి షేక్ బాబా హాజరైనారు ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 తారీకు నుంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, అంబేద్కర్, అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాట్లాడారు. నిర్వహించాలని,అలాగే పెండింగ్ లోఉన్న బూత్ లలో బూత్ అధ్యక్షులను నియమకం చ . కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు బొమ్మ కంటి నరసింహ, యువ మోర్చా సాగర్



ఇన్చార్జి కడియం సైదులు, జిల్లా ఓబీసీ మోర్చా ఉయ్యాల నరసింహ గౌడ్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు జక్క ఇందిరా,మండల నాయకులు రావికొండ దశరథ,పల్నాటి రామ్ రెడ్డి,వీరబోయిన సైదులు, బోలగాని ప్రభాకర్ గౌడ్, వేముల లక్ష్మణ్, దారమల్ల నాగరాజు, దాసరి యాదగిరి చిలుముల శ్రీనివాస్ రెడ్డి,ఐతగాని సైదులు, నల్లబోతు సైదులు, రాయవరపు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

*మాడుగుల పల్లి, ఏప్రిల్ 09ప్రభాతవార్త*

మండలంలోని, కేశవాపురం గ్రామానికి చెందిన తంగేళ్ల సరోజ కు చెందిన, 60,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందచేశారు. ఆయన



వెంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ గనిపల్లి మోహన్ ఉన్నారు.

## అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇం డ్లు మంజూరు

*త్రిపురారం :ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమము అభివృద్ధి ధ్యే యంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో చేపడుతున్న పలు కార్యక్రమాల అమలు ప్రజా భాగస్వామ్యంతో జరుగుతుందని ప్రభుత్వ పథకాల అమలులో అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయవీర్ రెడ్డి అన్నారు. పైలెట్ గ్రామం గా ఎంపికైన మండలంలోని కంపాలపల్లి గ్రామంలో బుధవారం బొ స్క నాగయ్య, బొల్లంపల్లి భాస్కర్ కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా గ్రామానికి మంజూరైన 40 ఇళ్లను మూడు నెలల్లో పూర్తి చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లువచ్చే లా అదనపు కోట మంజూరు కి కృషి చేస్తానన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిర్ది త నమూనాలో ఇండ్లు నిర్మించుకొని వ్య యభారాన్ని తగ్గించుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, హౌసింగ్ పిడి రాజకుమార్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నిడమనూరు ఏఎంసి వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసిల్దార్ గాజుల ప్రమీల, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ ఏఈ గార్లపాటి వెంకట్ రెడ్డి, అంబటి సోమయ్య దాన వత్ పద్మ తదితరులున్నారు.

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన పి డీ శేఖర్ రెడ్డి


*మాడుగులపల్లి, ఏప్రిల్ 09ప్రభాత వార్త*

మండలంలోని పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్, గుర్రప్పగూడెం గ్రామాలలో (ఐ కే పి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని,దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులు ఐ కే పి కేంద్రాలలో సరైన మ్యాచర్ వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏపిఎం భాష పాక చంద్రశేఖర్, సీసీలు నాగయ్య సైదులు , సంఘ బంధ అధ్యక్షురాలు మణెమ్మ సోని సంధ్య, మార్కెటింగ్ నాగలక్ష్మీ ్మ, వివోఏ పావని,సైదులు,రేణుక,భూపతి ఊశయ్య,యాదయ్య, సత్తిరెడ్డి, ప్రసాద్,తదితరులున్నారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

*త్రిపురారం.ప్రభాతవార్త:*

నిం డు గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడుతుండ గా ప్రసవం కోసం 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తుండగా అంబులెన్స్ లోనే ప్రసవించిన బుధవారం మండల కేంద్రంలో చోటుచేస్తుంది. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన అలివేలు పురిటి నొప్పులతో బాధపడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందికి ఫోన్ చేయగా ఆమెను కాన్పు నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో అంబులెన్స్ లోనే మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు ఈఎంటి బ్రహ్మ, అజ్రా కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న 108 వాహనం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## పోషణ పక్వాడా కార్యక్రమం

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 9:*

పోషణ పక్వాడలో భాగంగా రామడుగు సెక్టార్ సూపర్ వైజర్ సరిత ఆధ్వర్యంలో మారేపల్లి ఎస్సి కాలనీలో విహెచ్ ఎండితో పాటు మొదటి 1000 రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 05 సంవత్సరాల పిల్లల బరువు మరియు ఎత్తు తీయడం, అనంతరం ప్రత్యేకమైన



గృహ సందర్శనల ద్వారా తల్లిపాల ఆవశ్యకత, ప్రసవా నంతరము వీలైనంత త్వరగా తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడము పైన తల్లులకు సూచనలు ఇచ్చి వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారము అన్నీ అందాయా లేదా అని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి శ్రీవాణి, ఏఎన్ఎంలు, ఆషాలు, అంగన్వాడి టీచర్లు మరియు తల్లులు తదితరులు తదితరులు న్నారు.

## పేదల పక్ష పాతి నర్ర రాఘవరెడ్డి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 09ప్రభాత వార్త*



పేదల పక్ష పాతి, ఆదర్శ ప్రజా నాయకుడు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ నర్రా రాఘవ రెడ్డి 9 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎమ్ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెం ల శ్రీకర్, అయితగాని విష్ణు, వెంకటయ్య, గడగోజు వెంకటాచారి,దేవి రెడ్డి మల్లారెడ్డి,అలుగువెల్లి నర్సి రెడ్డి,మేడి రవి తదితరులు న్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి ధరలు తగ్గించాలి

*నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర భారీగా తగ్గినందున పెట్రోలియం ధరలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారుబుధవారంనేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో సిపిఐ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోలు డీజిల్ తదితర పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్



డి ఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా మరింతగా పెంచడం శోచనీయమన్నారు గడచిన నాలుగేళ్లలో మొట్టమొదటిసారిగా ముడిచమురు బ్యారెల్ ధర 65 డాలర్లకు పడిపోయిందని అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ కు మించి సరఫరా జరగడం వల్ల రోజు రోజుకు ముడిచమురు ధరలు తగ్గుతున్నాయని గతంలోనూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ భారత్ లో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గలేదని ఉత్పత్తి రవాణా ఖర్చులు భారీ స్థాయిలో ఉన్న కారణంగా దేశంగా చమురు ధరలు అధికమవుతున్నాయని పెట్రోలియం డీజి ధరలను జిఎస్టి పరిధిలోకి తేవాలని కోరారు, రవాణా ఖర్చులు తగ్గితే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు ఈసమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టు యోధుడు చంద్ర

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త :*

దేశంలో గొప్ప కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం లో దివంగత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నా య కులు ఘనంగా విప్లవ జోహా ర్లతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి నిస్వా ర్థమైన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం ఆదర్శవాది కామ్రేడ్ చంద్ర రాజేశ్వర రావు అన్నారు. ఎటువంటి సౌకర్యాలు విలాసాలు, సౌకర్యాలు కోరు కోకుండా హరిజన, గిరిజన మైనారిటీ పేద వర్గాల రక్షణే ధ్యేయం గా పని చేశారన్నారు నిజమైన దేశ భక్తులు ఎవరంటే మొదటి తరం కమ్యూనిస్టులేనని వారిలో గొప్ప ఆదర్శ భావాలు



కలిగిన చంద్ర రాజేశ్వర రావుకు మొదటి స్థానం అ న్నారు ఆయన సేవలను స్మరించుకుం టూ నేటి యువత ఆయనను ఆద ర్శంగా తీసుకోని ప్రజా పోరాటాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లావుల రమేష్ ఇందిరాల వెంక టేశ్వర్లు, సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, జడ వెంక న్న, జక్కుల శ్రీను యల్లావుల ఉమా, కుడితోట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్ణారెడ్డి పాల్గొన్నా రు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ అభియాన్



*నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమవారం అంగన్వాడి కేంద్రం3 నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ, పులగం బండ తండ అంగన్వాడి కేంద్రాల లో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా గర్భవతులకు ఐరన్ టాబ్లెట్లు, ఆహార పదార్థాల పోషక విలువల గురించి అవగాహన కల్పించారు, బాలింతలు 6 నెలల వరకు పిల్లలకుతల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు, బాలింతలు, గర్భవతులు, తల్లులు, కౌమార బాలికలు సంరక్షకులకు పలు సలహాలు సూచనలను అందజేసి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్షి ్మ, వార్డు ఆఫీసర్ బి అనిత,ఉపాధ్యాయులు వరప్రసాద్, ఉషారాణి, అంగన్వాడీ టీచర్లు గుడిపాటి జయమ్మ, సంధ్య, బి శాంతి, ఆయాలు రత్న షేక్ బి పాషా, కమిలి, చంపి ఏఎన్ఎం ముండ్ల రేణుక,తదితరులు పాల్గొన్నారు

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని రాస్తారోకో



*మేళ్లచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మేళ్లచెరువు లోని ప్రధాన రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు, సిపిఎం నాయకులు మేడిపల్లి అశోక్, వెంకటేశ్వర్లు, లక్షీ ్మనారాయణ, రాజు, వినోద్, సురేష్, నరేష్, నరసింహారావు, అంజి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గణపతి స్వాములకు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు



*మేళ్లచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మేళ్లచెరువులోని శ్రీ తడకల గణపతి స్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో కొలువైన శ్రీ విఘ్నేశ్వర స్వామి, ప్రియా నగర్ లో ని శ్రీ విజయ గణపతి స్వాములకు బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆయా ఆలయ పూజారులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, స్వర్ణ యాజీవెంకట నారాయణ, వాసుదేవ శివాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, మంగళహా రతులు, ప్రత్యేక పూజాలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్న హుజూర్ నగ ర్ ప్రీమియం లీగ్( హెచ్ పి ఎల్ ) జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ని బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో శ్రీనివాస్ గౌడ్ క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడ ల వల్ల స్నేహ సంబంధాలు పెంపొందుతాయని, అలాగే శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు మొక్కవోని ధైర్యంతో కృషి చేయాలన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి ఉపేందర్ యాదవ్, గంజి శివ కుమార్, షేక్ ముస్తఫా, ఎం.డీ అనీఫ్ పలువురు క్రీడాకారులు నాయకులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



*నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరి, ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ యూ.కే.జీ , ఐదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు పరస్పరం అవగాహన ఏర్పాటు చేసుకో ని దీని యొక్క ప్రాముఖ్యతను గుర్తించారని వివరించారు, విద్యార్థులు ప్రొఫెషనల్ దుస్తులను ధరించడం వలన విద్యార్థులు, తల్లిదండ్రులు అమితానందాన్ని పొంది, తీపి జ్ఞాపకం గా వారి విద్యాదశలో చిరకాలం గుర్తుండి పోతుందని పేర్కొన్నారు, అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ ,శ్రీవిద్య ,డీజీఎం సుధాకర్ ,ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేశ్వరరావు, రమేష్, మహేశ్వరి ప్రి ప్రైమరీ ఇన్చార్జి శైలజ,ప్రైమరీ ఇన్చార్జి శిరీష , హై స్కూల్ డిన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి

*నేరేడుచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త*



ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి, 12 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ సురగి సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేమునూరి పావని, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, కట్ల కిష్టమ్మ, సిరికొండ శ్యామల, సట్టు నాగేంద్ర, ఎట్టలీ నాగమణి, సావిత్రమ్మ, సుజాత, లచ్చమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు

## పోషణ పక్షం ప్రారంభించిన సిడిపిఓ వెంకట లక్ష్మి



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :*

గర్భిణీ, బాలింతలు, మహిళలందరికీ సంక్షేమం అభివృద్ధి కోసమే పోషణ పక్షం నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ వెంక టలక్షి ్మ అన్నారు. బుధవారం హుజూ ర్ నగర్ పట్టణం లోని 19, 20 వార్డు లలో లో గృహ సందర్శన కార్యక్రమం లో భాగంగా పలు గృహాలను సంద ర్శించి మహిళల కు పోషకాహార విలువలను ఎలా పొందవచ్చు వివ రించడం తో పాటు అనంతరం 8 వ అంగ న్వాడీ కేంద్రం లో పోషక పక్షం నిర్వహించి అవగాహన కార్యక్రమం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అందుబాటు లో ఉన్న ఆకు కూరలు, గింజలు పండ్ల తో పోషకాహారం ఎలా పొందవచ్చో చక్కగా వివరించా రు. ఆహారం లో పోషక విలువ లు ఉన్నట్లయితే అనారోగ్యం దరిచేరే పరిస్థితి ఉండదన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారం తో పాటు, విద్య, వైద్యంను సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో సూపర్ వైజర్ సోమమ్మ, టీచర్లు షహజాదీ బేగం, సరళ కుమారి, రాజేష్, హెల్త్ సూపర్ వైజర్ పద్మ ఏ ఎన్ ఎం లలిత, ఆశా కార్యకర్తలు సు శీల, జ్యోతి, గర్భిణీలు, బాలిం తలు, చిన్నారులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలు అంటే ప్రతిపక్షాలకు భయం

### అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ ది

*రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

జెమిలి ఎన్నికలంటే ప్రతిపక్షాలకు భయం కలుగుతోందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రానుందని జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నూతనంగా ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ లు హాజరయ్యారు ఈ



సందర్భంగా ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదల కోసం పనిచేసే పార్టీ సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తుందని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అన్నారు. జమిలి ఎన్నికల గురించి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలని తిప్పి కొట్టాలన్నారు. జెమిలి ఎన్నికల వల్ల ఖర్చు తక్కువవుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ అనే ఆ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 70 సంవత్సరాలు పరిపాలించి కనీసం అంబేద్కర్ కు భారతరత్న కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ,సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పుట్ట వీరయ్య సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, మండల కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి,చాపురం శ్రీశైలం, గుజ్జు రాంచేంద్రం, రాజం నగేష్ యాదవ్, మార్క శివ, ముత్యం రాజు, వట్టెం శ్రీకాంత్ పొనమోయిన రాజు, బండ ఆంజనేయులు, అమరాజు సిద్ధులు, , అమరాజు శ్రీనివాస్ ,అమరాజ నర్సింలు, గుండగొని అజిత్, కోనేటి శ్రీరామ్ , తరిగొప్పుల భాస్కర్, రాజమయిన కుమార్ ,కోనేటి శ్రవణ్ ,కాకల్లా నవీన్, పిట్టల పోచయ్య, మునిగంటి వెంకటేష్, చెల్మనపల్లి పుల్లయ్య, చెప్పాల శ్రీశైలం పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*తుర్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

చ్తలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ మ్రబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు, ప్రజలకు అవసర నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ బోరెడ్డి యాదిరెడ్డి, పలుగుల రమేష్ ,వాటర్ మెన్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు

## దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి



*తుర్కపల్లి ,ఏప్రిల్ 9 ప్రభాత వార్త*

ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎలాంటి అప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల సర్వేయర్ల వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బంది లేకుండా చూడాలని, మండలంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని, సానిటేషన్ మంచిగా జరిగే విధంగా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ఈనెల 14వ తేదీతో గడువు మూయనున్నందున ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ మ్రబాయి, పాల్గొన్నారు



## మాజి డైరెక్టర్ ఘనంగా జన్మదిన వేడుకలు

*ఆలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

ఆలేరు నగర పురపాలక సంఘము 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్, బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ జెనరల్ కుండె సంపత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున అభిమానులు మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,కుళ్ళ వెంకటేష్, బి ఆర్ ఎస్ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, దొంతుల ఎల్లేష్ పల్లె మహేష్, వట్టిపల్లి లక్ష్మణ్,సిద్ధిరాజు, జెట్టా బాలనరసయ్య, సంగి నాగరాజు, అంగడి ఆంజనేయులు, కుళ్ళ జహంగీర్, శ్రీశైలం, దొంతుల సరేష్, కిట్టు, రాయపురం శేఖర్, శివ కుమార్,చిన్నం వెంకటేష్,

## జీవ ఎరువుల ఉపయోగంపై అవగాహన



*రాజాపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

జీవ ఎరువుల వాడకం విధానం పై విశ్వవిద్యాలయం విద్యార్థులు రైతులకు అవగాహన కలిగించారు.రాజాపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిల ఆధ్వర్యంలో బుధవారం జీవ ఎరువులైన ట్రైకో డెర్మా వాడకం, వాటి ఉపయోగాలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు కె. స్ఫూర్తి, జి. స్రవంతి, టి. నిషిత, నజ్రానా, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల అనుమానాలను విద్యార్థులు నివృత్తి చేశారు.

## ఘనంగా ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భవ దినోత్సవం



*..ఆలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

ఆ్తలేరు పట్టణం లో ఇందిరా కాంగ్రెస్ భవనం వద్ద ఎన్ ఎస్ యూ ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గంధ మల్ల నవీన్, పట్టణ అధ్యక్షులు ఉత పవన్ లు జెండా ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాల నుండి విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యల కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, నియోజకవర్గం అధ్యక్షులు గడ్డమిది నిఖిల్, యూత్ అధ్యక్షులు బండపల్లి మహేష్, 7వ వార్డు అధ్యక్షులు కాసుల భాస్కర్, కూరెళ్ళ ఉదయ్ గౌడ్, జావిద్, కంది మధు,వల్దేశి మహేష్, సంతోష్, కంసాని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ ం

*చౌటుప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో ఎన్ఎస్యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి బీమనపల్లి శివ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనతంరం ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం, సామకూర రాజయ్య, వీరమల్ల సత్తయ్యగౌడ్, రాచకొండ భార్గవ్, బోయ నవీన్, పోతగోని శివ, ఎర్ర శ్రీధర్, బోయ శివ, బోయ ప్రకాష్, బోయ నిరంజన్, బోయ సంపత్, తూర్పింటి వంశీ, బోయ అరవింద్, బోయ రాజు తదితరులున్నారు.

## శోభాయాత్ర ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.



*ఆలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

ఈ్తనెల 11వ తేదీన జరిగే వీర మహా హనుమాన్ విజయ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రజినీకాంత్ అన్నారు. బుధవారం స్టేషన్ ఆవరణం లో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ పోచమ్మ దేవాలయం నుండి రఘునాథపురం, ఫ్లైఓవర్ దుర్గమ్మ గుడి వరకు శోభయాత్ర నిర్వహిస్తారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా దైవ భక్తితో ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ మండల కన్వీనర్ దూడల నగేష్,పట్టణ కన్వీనర్ బింగి భాను,కటకం నవీన్, బాలరాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, జిల్లా కార్యదర్శి బడుగు జహంగీర్,ప్రభాకర్,టీంకు, మున్నా, పాల్గొన్నారు.

## జిల్లా మూడవ మహా సభను జయప్రదం చేయండి



*'మోటకొండూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

భవన నిర్మాణం కార్మిక సంఘం యూనియన్ ఏ ఐ టి యు సి ఈనెల 15వ తేదీన ఇక్కడ జరిగే జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొల్లూరు మల్లేష్, ప్రధాన కార్యదర్శిలూ బీరకాయల మల్లేష్ లు అన్నారు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి గట్టు శేషయ్య నగర్ లో వాల్ పోస్టర్లు, గోడపత్రికలు భవన నిర్మాణ కార్మికులతో కలిసి విడుదల చేశారు రాష్ట్రంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996 సంవత్సరంలోనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయడం జరిగింది అని అన్ లెయిన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు వేలిముద్ర పడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వేలిముద్ర విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బొట్ల జహంగీర్, వంగపల్లి నరసింహ ,వంగపల్లి అశోక్ద్ ఎండి పెద్దకాజా, బీరకాయల రాములు, జివిలిక పల్లి గణేష్ ,దామెర మురళి, గజరాజు వెంకటేష్, బీరకాయల మధు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*.నూతనకల్.. ఏప్రిల్ 09 ప్రభాతవార్త.*

.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్,దిర్శనపల్లి, అలుగునూరు,తాళ్ల సింగారం, యడవల్లి,వెంకేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతికి అప్పగించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన, ఆరబెట్టిన,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు (ధర క్వింటాకు 2320)ను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, మండల పార్టీ



అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఏపీఎం రమణాకర్, ఏ ఈ ఓ లు జానయ్య, మోనిక, సాయి ప్రసాద్,సీసీలు ముత్తయ్య, సరస్వతి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, బండపల్లి సాగర్,మధు,లింగాల రామచంద్రయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ పసల వెంకన్న యాదవ్, గుగులోతు కృష్ణ నాయక్,పన్నాల రమా మల్లారెడ్డి,తొనకునూరి సైదులు గౌడ్,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

## అదనపు కలెక్టర్ రాంబాబు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేమ శాతం17 ఉండేలా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొనివచ్చి మద్దతు ధర రూ. 2320 పై భోనస్ రూ. 300 పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.బుధవారం సూర్యాపేట మండలం పరిధిలోని పిల్లలమఱ్రి, రాజ్ నాయక్ తండా, బాలేంల1 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టెంట్ లాంటి మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, గోనె సంచులు తెచ్చుకోవాలని నిర్వాహకులకి సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ప్రకారం రైతులకి టోకెన్ లు జారీ చేయాలని వడ్లలో తాలు లేకుండా ఆరబెట్టించి తేమ శాతం 17 రాగానే తూకం వేసి ధాన్యం మిల్లులుకి తరలించాలని



సూచించారు.రాజ్ నాయక్ తండా కొనుగోలు కేంద్రంలో వడ్లను ఆరబెట్టేందుకు ట్రాక్టర్ ని ఉపయోగిస్తున్నండంగా అదనపు కలెక్టర్ చూసి అలా ట్రాక్టర్ ఉపయోగిస్తే వడ్లు విరిగి బియ్యం, నూకగా మారుతాయని అలా చేయరాదని నిర్వాహకులని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం సూచించిన ప్రాంతాలలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని వాటికి ఉప కేంద్రాలు ఏర్పాటు చేయరాదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ గోపి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంకటమ్మ, నాగరాజు, బాలాజీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# దాతను సన్మానించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు

*నూతనకల్.. ఏప్రిల్ 09 ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఏనుగుతల చంద్రయ్య వసంత దంపతులు 50 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టమ్ ను బహుకరించగా బుధవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయడంతో పాటు పాఠశాలకు, విద్యార్థులకు చేయూతనిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయడానికి సహకరిస్తున్న చంద్రయ్య దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం దాత చంద్రయ్య గ్రామంలోని పెద్ద మేతరులకు 12 డప్పులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీరామదాసు మాధవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ధరావత్ భాగ్యలక్ష్మి ్మ ,సామ సవేందర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ధర్మారపు వెంకటమ్మ, గ్రామస్తులు ఏనుగుతల కృష్ణ, దంతాల వెంకటయ్య,ఇరుగు శ్రీరాములు, కొంగలి బిక్షం,ధర్మారపు మహేష్, మల్లయ్య,ఇరుగు నాగయ్య,శ్రీను, సూరారపు శ్రీను,గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## . . నాగం సుధాకర్ రెడ్డి

*నూతనకల్.. ఏప్రిల్ 09 ప్రభాత వార్త*

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్షమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో గ్రామాల్లోని అన్ని వీధులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో మఱ్రు ప్రసాద్ రావు బయ్య గంగయ్య గాజుల అశోక్ గుగులోత్ కృష్ణ నాయక్ తోణుకునూరి సైదులు గౌడ్ బంటు బద్రి పాల్వాయి కార్తీక్ వెంకన్న పరశురాములు సాయి మహేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యానికి పోషణ పక్షం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పోషణ పక్షం కార్యక్రమని సీడిపిఓ సుబ్బలక్ష్మి ్మ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని 7,23 వార్డు బొడ్రాయి బజార్ సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమం కు ముఖ్యఅతిధిగా విచ్చేసి పోషక పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడారు చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేలా.. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం నిర్వహిస్తోందన్నారు.పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించి పోషణ పక్షం2025 కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.తల్లులు,పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణీలను పోషకాహారం లోపం నుంచి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్షం కార్యక్రమం దోహదపడుతుందన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం పక్కాగా అమలుచేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని.. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. గర్భిణులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగుపర్చుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరునెలలు తల్లి పాలు మాత్రమే పట్టించాలని.. అలా ఇవ్వాలంటే తల్లి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి బజార్ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ గోనె నాగమణి, అంగన్వాడి టీచర్లు తంతేనపల్లి సుజాత, చాగంటి సైదమ్మ, సకినాల ఉషారాణి, మేడి సునంద, ఎస్ కె జహంగీర్ బి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# డి ఆర్ డి ఏ, సెర్ఫ్ ఆధ్వర్యంలో సలీమా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

*.నూతనకల్.. ఏప్రిల్ 09 ప్రభాతవార్త..*



మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన షేక్ సలీమా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో శరీరం కాలిపోవడంతో, ఆ క్రమంలోనే తన భర్త ఆమెను విడిచి మరొక వివాహం చేసుకోవడంతో ఆమెకు చికిత్స చేయుటకు తన వద్ద ఉన్న డబ్బును మొత్తం ఖర్చుపెట్టినా ఆమెకు పూర్తిస్థాయిలో వైద్యం అందక మంచానికే పరిమితం కాగా దైనందిన కార్యక్రమాలు భారం కావడంతో తన ఇద్దరు పిల్లలు ఆమెకు సఫర్యలు చేస్తూ బడికి వెళ్లలేక ఇంటి వద్దే ఉండి పోయారు.ఈ విషయం తెలుసుకున్న శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (సి ఎస్ ఆర్) కార్యక్రమం కింద బెన్వాలేంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేయుటకు డి ఆర్ డి ఓ డిఆర్డిఏ ఆదేశాల ప్రకారం గ్రామ సంఘము నుండి సలీమా కుటుంబ వివరాలు తీసుకొని డి ఆర్ డి ఓ శ్రీనిధి కి ప్రపోజల్స్ పంపించడంతో విషయం తెలుసుకున్న ఎండి శ్రీనిధి 25 వేల రూపాయల చెక్ ను శాంక్షన్ చేయగా బుధవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి సలీమా కు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,,ఆర్ఎం శ్రీనిధి,ఏపీఎం రామనాకర్,ఏఎం శ్రీనిధి,సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు గడువు పొడిగింపు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



రాష్ట్రంలోని మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధ, జైన, పారిస్) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 14 వరకు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యాలయంలో బుధవారము జిల్లాలోని వివిధ మండలాల చర్చి పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. రాజీవ్ యువ వికాస పథకంపై అవగాహన సదస్సు నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకమును సద్వినియోగం చేసుకోవాలి.

*నాగారం ఏప్రిల్ 9 ప్రభాత వార్తా*

జీవ్ యువ వికాసం పథకము ను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మారయ్య అన్నారు. బుధవారం నాగారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడు ఆన్లైన్లో నమోదు చేసుకున్న కాపి తో పాటు జిరాక్స్ కాపీలను జత చేసి ఇవ్వాలని కార్యాలయంలో దరఖాస్తులను తప్పనిసరిగా విధిగా అందచేయలన్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకొని దరఖాస్తులు ఇవ్వనివారు వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈనెల 14 వరకు చివరి రోజు కావున లబ్ధిదారులు గడువు తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. మొత్తం మండలంలో 1127 దరఖాస్తు చేసుకోగా 563 దరఖాస్దారులు మాత్రమే పత్రాలను అందజేశారని తెలిపారు. ఆయన వెంట సూపర్డెంట్ ముత్తయ్య జూనియర్ అసిస్టెంట్లు వెంకన్న, అక్తర్ జానీమియా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అత్యాధునిక వైద్య పరిశోధనలు అవసరం

బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త






:ప్రజలకు అవసరమైన అత్యాధునిక వైద్య పరిశోధనలు సాగించినపుడు వైద్యాలయాలకు ప్రతిష్ఠ పెరుగుతుందని న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంఘమిత్ర పాటి అన్నారు. వైద్య పరిశోధనలు ముమ్మరం కావాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. బీబీనగర్ లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ద్వితీయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎయిమ్స్ తో ఐసీఎంఆర్ అనుసంధానమై ఉందని, వైద్య పరిశోధనలకు గాను తాము యాభై లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ మొత్తంలో వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగించవచ్చునని ఆమె పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఎయిమ్స్ బీబీనగర్ ఐఈసీ చైర్ పర్సన్ డాక్టర్ సూర్యనారాయణ రాజు వైద్య విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 2023లో వర్చువల్ గా ఏప్రిల్ 8న బీబీనగర్ ఎయిమ్స్ ను ప్రారంభించారు. రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను ఎయిమ్స్ రిసెర్చ్ డీన్ డాక్టర్ సంగీతా సంపత్ వేదికపైకి ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎయిమ్స్ గీతాన్ని ఆలాపించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా ఎయిమ్స్ పురోగతిని వివరించారు. ఎయిమ్స్ బీబీనగర్ వార్షిక పరిశోధన మ్యాగజైన్, వెల్నెస్‌ను ప్రోత్సహించే యోగా బుక్‌లెట్, నర్సింగ్ విద్యార్థుల కోసం కొత్తగా అభివృద్ధి చేసిన పాలియేటివ్ కేర్ మాడ్యూల్ ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎయిమ్స్ బీబీనగర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ ఎ డిసౌజా వర్చువల్‌గా సభలో ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ వికాస్ భాటియాతో పాటు, అకడమిక్స్ డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్, పరిశోధన్ విభాగం డీన్ డాక్టర్ సంగీత సంపత్, పరీక్షల విభాగం డీన్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్, డాక్టర్ మోనికా రెడ్డి, డాక్టర్ మాధవి ఎరికే, డాక్టర్ గెరార్డ్ మార్షల్ రాజ్ , డాక్టర్ శ్యామలా అయ్యర్, ప్రశాంత్, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష జరిమానా

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 9:

కన్న కూతురిని, అత్తను చంపడానికి ప్రయత్నించిన వ్యక్తికి కఠిన కారాగార శిక్ష , జరిమానా విధిస్తూ హుజూర్ నగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం తమ్మవరం గ్రామానికి చెందిన అమెర సైదులు లక్ష్మి ‌ ‌ ‌ ‌మ్మ లకు జన్మించిన కుమార్తె అయిన లావణ్యను గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన చిల్లా నరసింహారావు కు ఇచ్చి వివాహం జరిపించారు. వారిద్దరి దాంపత్యానికి నవ్య శ్రీ అనే కూతురు జన్మించింది. లావణ్య తన తల్లితండ్రులను చూడడానికి తన కూతురు నవ్య శ్రీ ని తీసుకొని తమ్మవరం గ్రామముకు వచ్చింది. నిందితుడు చిల్లా నరసింహారావు తన భార్య కూతురుని తీసుకు వెళ్లడానికి 2018 సంవత్సరం జనవరి 2వ తేదీ ఉదయాన తమ్మవరం గ్రామంకు రాగా అదే సమయంలో తన భార్య తన కూతురికి పాలు తాగించడాన్ని గమనించాడు. నరసింహారావు పాపకు తను పాలు తాగిస్తానని నీవు ఇంట్లోకి వెళ్లి పని చూసుకోమని తన భార్యను ఇంట్లోకి పంపించి నిందితుడు నరసింహారావు తన వెంట తెచ్చుకున్న విష పదార్థాన్ని పాలలో కలిపి పాప నవ్య శ్రీ కి తాగించుచుండగా, గమనించిన ఇరుగు పొరుగువారు అట్టి విషయాన్ని నిందితుడి భార్యకు,అత్తకు,తెలియపరచారు. ఇంతలో పాప అస్వస్థకు గురికాగా ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. ఈ క్రమంలో తన అత్త అయిన లక్ష్మి ‌ ‌మ్మ ఒంటరిగా ఉండటానికి గమనించిన నరసింహారావు బ్లేడుతో ఆమె గొంతును కోసి ఆమెను చంపడానికి ప్రయత్నించినాడు. ఆమె గొంతు నుండి తీవ్ర రక్తస్రావం అవుతుండగా భయంతో కేకలు వేసిన లక్ష్మి ‌ ‌మ్మ అరుపులు విని ఇరుగు పొరుగువారు వచ్చి ఆమెను కాపాడినారు. నిందితుడి మామ అయిన అమెర సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి చింతలపాలెం ఎస్ ఐ పరమేష్ నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించి నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు పంపి దర్యాప్తు చేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ కాలంగా సాక్షులను విచారించిన న్యాయస్థానం నిందితుడు చిల్లా నరసింహారావు కు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 50 వేల రూపాయల జరిమానా విధించారు., జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ శిక్ష అనుభవించాలని బుధవారం తీర్పు వెలువరించారు. జరిమానా పైకం నుండి 49 వేల రూపాయలు బాధితురాలైన అమెర లక్ష్మి ‌ ‌మ్మకి చెల్లించాలంటూ ఆ తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ కు కోర్టు కానిస్టేబుల్ గురువా రెడ్డి సహకరించారు

## ఎన్ఎస్‌యుఐ జెండా ఆవిష్కరణ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 9




మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఆడవత్ సర్దార్ నాయక్ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి,రాష్ట్ర ఇన్చార్జీలు ప్రతీక్ సింగ్,ఫహద్‌ల ఆదేశానుసారం బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంజియు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఆడవత్ సర్దార్ నాయక్ మాట్లాడుతూ 55వ ఎన్ఎస్‌యుఐ ఫౌండేషన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అర్ధ శతాబ్దానికి పైగా విద్యార్థి సంఘాన్ని నడిపించిన అంకితభావం, కృషి మరియు దార్శనికతను మనం స్మరించుకోవాలని,విద్యార్థి నాయకత్వానికి మార్గనిర్దేశం చేసే ఎన్ఎస్‌యుఐ ఎల్లప్పుడూ నాణ్యమైన విద్య,యువత సాధికారత మరియు సామాజిక సమానత్వం కోసం పోరాటంలో బలంగా నిలిచిందన్నారు.క్యాంపస్‌లు మరియు కమ్యూనిటీలను మెరుగ్గా, బలంగా మరియు మరింత కలుపుకొనిపోయేలా చేసే ప్రయాణాన్ని కలిసి కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు.55 సంవత్సరాల ఐక్యత, పురోగతి మరియు సానుకూల మార్పుకు ఇదే నిదర్శనమని అన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

పెద్దవూర ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పెద్దగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం, టై బెల్టుల ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు మర్రి చెన్నయ్య గారు బహూకరించిన గేటును మండల విద్యాధికారి తరి రాము స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి శంకర్, గేటు దాత మర్రి చెన్నయ్య, గ్రామ పెద్దలు కలిసి గేటును ప్రారంభించడం జరిగినది.తదనంతరం . విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ చేయడం జరిగింది విద్యార్థులు అందరూ సపరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరు డిఇఓ ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు టీచర్లుగా తదితర పాత్రలు పోషించడం జరిగింది శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, వెల్మ గూడెం, చిన్న గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి శంకర్ పాఠశాల ఉపాధ్యాయులు మన్నెం సౌజన్య గోశిక రవితేజ మరియు గ్రామ పెద్దలు కూన్ రెడ్డి మల్లారెడ్డి కూన్ మంగారెడ్డి చెన్ను సత్యనారాయణరెడ్డి రజిత మర్రి శ్రీను సైదులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం

తుంగతుర్తి ఏప్రిల్ 9 ప్రభాతవార్త



వేసవిలో రాహుల్ అన్న యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోనీ కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న స్తూపం దగ్గర ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల ప్రగడ రాహుల్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉధ్యేశంతో చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, రాహుల్ యువసేన యూత్ సభ్యులు మరికంటి చంటి, కాసర్ల పరుశురాం, మల్లపాక సందీప్, మల్లపాక మధు, ఆవుల కొమురెల్లి, మల్ల పాక వెంకటయ్య, మల్లపాక వీరన్న, మట్టపల్లి లింగయ్య, రాజబోయిన రాజేష్, మల్ల పాక విలేకర్, మల్లపాక రాకేష్, కాసర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ యాజమాన్యాల కింద పని చేసే పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టత,అభివృద్ధి తో పాటు బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించే విధంగా కృషిచేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో బడి ఈడు పిల్లల జాబితాను రూపొందించుకుని వారందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకనుకూలంగా పాఠశాల వాతావరణాన్ని తీర్చిదిద్ది వారికి నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం (20252026)లో జీరో స్టూడెంట్ స్కూల్స్ పునః ప్రారంభించి విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు ప్రధానోపాధ్యాయులు పాఠశాల సంబంధిత అన్ని విషయాలపై అవగాహన పెంచుకొని పాఠశాల అన్ని రకాల కార్యక్రమాలను సకాలంలో అంతర్జాలంలో పొందుపరచాలనన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, పి గంగాధర్ రావు, వెంకట్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ‌ ‌మ్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత్ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 09 ప్రభాత వార్త: బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికసిత్ భారత్ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీని బలోపేతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైబిఆర్ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల మండల సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పొన్నాల శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుపే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ, జిల్లా ఫోక్ వర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బందారు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుధాగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్, కార్యదర్శి గజ్జెల్లి మధు, బీజేవై మండల పార్టీ అధ్యక్షులు పైళ్ల



ప్రశాంత్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, రేగటి మచ్చ గిరి, మహేష్, మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ, బిజెపి నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, పరకాల రాంబాబు, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, బందారు సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరుపున కృషి

## శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

బీబీనగర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘ ఆశ్రయ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తను ఎంపి ఉన్న ప్రాంతాల్లో సినియర్ సిటిజన్ భవనాలు నిర్మించిన విషయాలు గుర్తు చేశారు. వయోవృద్ధుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ప్రతి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో వయోవృద్ధుల భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వయోవృద్ధుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాసుల సత్యనారాయణ గౌడ్ వయోవృద్ధుల భవన నిర్మాణం వెనుక ఉన్న పార్కు స్థలం అభివృద్ధికి 4 లక్షలు ఎస్టిమేషన్ వేసినట్లు ప్రభుత్వం తరుపున సహకరించాలని కోరగా వెంటనే స్పందించి ఇటీవల హెచ్ఎండిఎ నిధులు మంజూరు అయ్యాయని నాలుగు లక్షలు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వయోవృద్ధులు ముఖ్యఅతిథులను, సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. అనంతరం వయోవృద్ధులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మా రావు, జిల్లా అధ్యక్షులు పూర్ణచందర్ రావు, ఆర్టీఓ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త నూలి విజయమనోహర్ రావు, పంజాల వెంకటేష్ గౌడ్, సందిగారి బసవయ్య, కాసుల ఆంజనేయులు గౌడ్, కమిటీ సభ్యులు బొర్ర లింగరెడ్డి, దాచేపల్లి సోమయ్య, ఎర్రం మనోహర్, బందారు ఆగమయ్య గౌడ్, యాస నర్సింహారెడ్డి, ధర్మయ్య, మల్లారెడ్డి, సామ నర్సింహ, నరేళ్ళపల్లి అంజనేయులు శర్మ, పెద్ద రామాంజనేయులు గౌడ్, సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, సోమ శివ కుమార్, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు మూడో కంటితో సమానం

సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్



భువనగిరి రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త:భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేందర్ చారి ఆధ్వర్యంలో స్వర్ణకార వీధిలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, పట్టణ ఎస్సై కుమారస్వామి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటు అన్ని విధాలా శుభసూచకమని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి శ్రీనివాస్ చారి, కోశాధికారి మునుగంటి సాయి, ఆల్ ఇండియా సీసీ మెంబర్ కీసరి శ్రీకాంత్ చారి, గౌరవ అధ్యక్షులు దాసోజు విశ్వరూప చారి, లక్ష్మీ మనారాయణ, ఎర్రోజు రవి,జిల్లా విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి వెల్దుర్తి వేణు, జిల్లా కోశాధికారి గిరిధరచారి, పట్టణ సభ్యులు పానుగంటి నరసింహ చారి, బారాది రమేష్, కుచ్చుల కంటి శ్రీనివాస్ చారి, తోగిటి భాస్కర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



మోతె...ఏప్రిల్ 10 ప్రభాతవార్త.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రంతో పాటు హుస్సేనాబాద్, మామిళ్ల గూడెం, విబలాపురం,కొత్తగూడెం ,గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ,ఎంపీడీవో ఆంజనేయులు, ఏవో అరుణ ,ఆర్ ఐ రమేష్ ,ఏపిఎం వెంకయ్య, సిసి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు గడ్డి కొప్పుల వీరారెడ్డి , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ కలిసికట్టుగా పోరాడుదాం.

నాగారం ఏప్రిల్ 9 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు కలిసికట్టుగా పోరాడుదాం అని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షి గా కేంద్ర హోమ్ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తూ మహనీయులను స్మరించుకోవడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ ఎలమకంటి సోమన్న బండగొర్ల జనార్ధన్ ఈదల రమేష్ చంద్ర బోయిని లింగమళ్ళు హుస్సేన్ సలీం జానయ్య వెంకన్న జానీ వెంకటేశ్వర్లు సాయికుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్. పేదలకు వరం లాంటిది

తుంగతుర్తి ఏప్రిల్ 9 ప్రభాతవార్త



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే ప్రభుత్వాన్ని అని బడుగు బలహీన వర్గాలకు ఆదుకునే ప్రభుత్వం అన్నారు మన శాసనసభ్యులు నియోజకవర్గాన్ని ఇప్పటికే 14 వేల కోట్లతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని త్వరలో మరెన్నో అభివృద్ధి పథకాలు ఇస్తారని తెలియజేశారు అనంతరం వారిచేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . చిర్ర లింగరాజు 60.000 రూపాయలు చామకూరి వీరస్వామి 34.500 రూపాయలు వగలగాని ఉప్పలయ్య 23000 రూపాయలు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల కొమురెల్లి,కాంగ్రెస్ నాయకులు పేర్ల చిన్న వీరన్న, కుంచం మైసయ్య, వగలగానిసుదర్శన్, మంగళపల్లి నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



నాగారం ఏప్రిల్ 9 ప్రభాత వార్త

ప్రభుత్వ ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల ఏపిఎం శోభారాణి అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వర్ధమానుకోట నాగారం బంగ్లా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి గిరి సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దాయంవిక్రమ్ రెడ్డి కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

..తుంగతుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి, ఎండి నజీర్, శేరి సూర్య ప్రకాష్, బింగి వెంకటేశ్వర్లు, గోపగాని లింగమూర్తి, ఒరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య, అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఇంట ఇక సన్న బియ్యం

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

*బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం ద్వారా ఇకపై ప్రతి పేదవాడి ఇంట సన్న బియ్యం వంట ఉంటుందని, సన్న బియ్యం తో వండిన అన్నం సంతోషంగా లబ్ధిదారులు తింటున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రావి పహాడ్ తండాలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు శంకర్ నాయక్ కాంతి ఇంట్లో బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి తో కలిసి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని అన్నారు. దొడ్డ బియ్యం తినకుండా అమ్ముకుంటున్నారని అందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ మొదలుపెట్టిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ మొదలుపెట్టారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. పేద



ధనిక అనే తేడా లేకుండా ఉండాలని ఉద్దేశంత రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు రాము నాయక్, వీరు నాయక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిర్మిస్తున్న 650 పడకల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్య అధికారులు, టి ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులతో నూతన భవన నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నూతన భవన నిర్మాణం ప్లానింగ్ ని పరిశీలించి ఎ అంతస్తులో ఎ డిపార్ట్మెంట్ వస్తుందో అడిగి తెలుసుకొని కొని సూచనలు సూచించి మార్పులు కొరకు టి ఎస్ ఎం ఐ డి సి కి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిపార్ట్మెంట్ వారీగా హెచ్ ఓ డి లతో సమీక్ష నిర్వహిస్తూ హాస్పిటల్ కి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.తదుపరి నిర్మాణ పనులు జరుగుతున్న నూతన



భవనం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు లో వేగవంతం పెంచి త్వరగా పూర్తి చేసి ప్రజలకి వైద్య సేవల కొరకు అందుబాటులకి తీసుకొనిరావాలని ఇంజనీరింగ్ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, టి ఎస్ ఎం డి సి సి ఈ దేవేందర్, ఈ ఈ జైపాల్ రెడ్డి, హెచ్ ఓ డి లు, ఎ ఈ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి

**-రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య**

*మిర్యాలగూడ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*





కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులువస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఎంసిపిఐయు అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో పెంచినగ్యాస్ ధరలను తగ్గించాలని రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా సాధన గ్యాస్‌తో పాటు ఉజ్వల గ్యాస్ రూ.50ల ధర పెంచిందని,ఇప్పటికే వెయ్యిరూపాయల వరకు గ్యాస్ ధర ఉందని, గ్యాస్ కొనలేని పరిస్థితులు పేదలు ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ గ్యాస్ ధరలు పెంచడం సరైంది కాదన్నారు. గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై పెనుభారం మోపడుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని





డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శివస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ, జ్యోతి, కిరణ్, వీరన్న, ఇమ్మానియేల్, మౌనిక, అశీర్వాదం,ముత్తయ్య, ప్రశాంత్‌బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ అధ్వర్యంలో....పెంచిన గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడువీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్‌లు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోనిజప్తివీరప్పగూడెం, ఉట్లపల్లి, యాద్గార్‌పల్లి, బాదలాపురం గ్రామాల్లో సిపిఎం పార్టీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సబ్సిడి సబ్సిడీయేతర వినియోగదారులపైతీవ్ర ప్రభావం చూపుతుందని, పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగితా నిత్యావసర వస్తు ధరలపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ,ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.బుధవారం పట్టణంలోని గాంధీనగర్ రామాలయం వద్ద చిన్నపంగు శ్రవణ్‌కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసినఅన్నప్రసాద కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రారంభించారు. అనంతరం అయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వార్డు ఇంచార్జిఉబ్బపల్లి మధు, ఉబ్బపల్లి కాశయ్య, ఉబ్బపల్లి అంజయ్య, దైద వెంకటేష్, ఉబ్బపల్లి పెద్ద ఎల్లయ్య, దేవయ్య, గూడపూరి శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బడిబాట కార్యక్రమం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 09 ప్రభాతవార్త:*



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న బుధవారం అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకురావటమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని తలపెట్టారు. అలాగే ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతూ...పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతుల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులతో పాటు మధ్యాహ్న భోజన వసతులను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా సర్కారు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం, యుపిఎస్ పోతిరెడ్డి పల్లి హెడ్మాస్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)డ్రగ్స్ నిర్మూల లో బాగంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు అవగాహన పోస్టర్ ను ఎస్పి నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్చిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి, పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పునకు కృషి చేస్తాము అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, డిఎస్పి లు పార్థసారథి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, నర్సింహా చారి, సిఐ లు పాల్గొన్నారు.